జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php




సంపుటి 4 సంచిక 199 | హైదరాబాద్, మే 07 శుక్రవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

## కేబినెట్ పునర్వ్యవస్థీకరణకు కేసీఆర్ మొగ్గు!

హైదరాబాద్, మే 06, ప్రజాపాలన ప్రతినిధి:ఈటల రాజేందర్ ను మంత్రివర్గం నుంచి తీసేసిన సీఎం కేసీఆర్ ఇప్పుడు ఇదే ఊపులో మరికొంత మంది మంత్రులకు ఉద్వాసన పలకాలని.. కేబినెన్ ను పునర్వ్యవస్థీకరించాలని యోచిస్తున్నట్టు తెలుస్తోంది. పనిచేయని.. ఆరోపణలున్న మంత్రులను పక్కనపెట్టేసి కొత్త వారికి అవకాశం ఇవ్వాలని కేసీఆర్ డిసైడ్ అయినట్టు సమాచారం.ఇక ఈటల తొలగింపుతో పార్టీలో అసంతృప్తి రాజ్యమేలుతోంది. ఈ దశలో కేబినెట్ విస్తరిస్తే మరింత దుమారం చెలరేగడం ఖాయం. ఈ క్రమంలోనే మొత్తం మందిని



పక్కనపెట్టకుండా ఒకటి రెండు మార్పులకే కేసీఆర్ యోచిస్తున్నట్టు తెలుస్తోంది.ప్రధానంగా ఈటల స్థానంలో జడ్చర్ల ఎమ్మెల్యే సీ.లక్ష్మారెడ్డిని తీసుకొని వైద్యశాఖ అప్పగిస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇక తన కూతురు కవితకు అవకాశం ఇవ్వవచ్చని అంటున్నారు. కానీ బీసీ అయిన ఈటలను తీసి కూతురుకు మంత్రి పదవి ఇస్తే తప్పుడు సంకేతాలు వస్తాయని కేసీఆర్ భావిస్తున్నారట.. ఇప్పటికే తెలంగాణ కేసీఆర్ కుటుంబానిదా అని ఈటల సహా చాలా మంది విమర్శలు గుప్పిస్తున్నారు. కేబినెట్ లో నలుగురు లేదా ఐదుగురికి ఉద్వాసన పలికి కొత్తగా ఉద్యమకారులకు అవకాశం ఇచ్చేలా కేసీఆర్ కనిపిస్తున్నారట..మరి వారు ఎవరు? ఎప్పుడొస్తారు? అన్నది వేచిచూడాలి.



## కోవిడ్-19 మహమ్మారిపై మోదీ సమగ్ర సమీక్ష

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా కోవిడ్-19 మహమ్మారి పరిస్థితులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం సమీక్షించారు. రాష్ట్రాలు, జిల్లాల వారీగా ఈ మహమ్మారి పరిస్థితిని సమీక్షించారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో మౌలిక సదుపాయాలను పెంచాలని రాష్ట్రాలను కోరారు. రెమ్‌డెసివిర్ సహా మందులు, ఆక్సిజన్ లభ్యత గురించి తెలుసుకున్నారు. ఈ వివరాలను ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంఓ) ఓ ప్రకటనలో వెల్లడించింది.
పీఎంఓ తెలిపిన వివరాల ప్రకారం, దేశవ్యాప్తంగా కోవిడ్-19 మహమ్మారి పరిస్థితిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం సమగ్రంగా సమీక్షించారు. వివిధ రాష్ట్రాల్లోని పరిస్థితులను అధికారులు సవివరంగా ఆయనకు తెలియజేశారు. (మిగతా 3లో...)

## భారత్‌కు అమెరికా మద్దతు!



న్యూఢిల్లీ, మే 06, ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్ టీకా పేటెంట్ల మినహాయింపుపై చేస్తున్న పోరాటంలో భారత్‌కు అత్యంతహాకీలక భాగస్వామి నుంచి మద్దతు లభించింది. కొవిడ్ టీకాకు పేటెంట్ల నుంచి మినహాయింపు ఇవ్వాలన్న వాదనకు బుధవారం అమెరికా హామద్దతు పలికింది. పేద దేశాల ప్రజలు ప్రాణాలు నిలుపుకొనేందుకు అవసరమైన టీకాలహాలభ్యత పెంపుపై ఈ అంశం ఆశలు పెచ్చింది.అమెరికా ట్రేడ్ ర్రిప్రజెంటేటీవ్ కేథరిన్ టై బుధవారం మాట్లాడుతూ "వ్యాపారాలకు మేధో హక్కుల రక్షణ అత్యంత కీలకమైందే. కానీ, కొవిడ్ టీకాకు సంబంధించి మాత్రం ఇటువంటి రక్షణను తొలగించాలన్న వాదనకు అమెరికా మద్దతు పలుకుతోంది. కొవిడ్ మహమ్మారి వ్యాప్తి అనేది అంత్యంత అసాధారణ సందర్భం. ఇలాంటి స్థితిలో అసాధారణ నిర్ణయాలు తీసుకోవాలి. టీకాల తయారీ, పంపిణీకి సంబంధించిన వ్యవస్థలు మెరుగుపర్చేందుకు కృషి చేస్తాము. టీకాల తయారీకి అవసరమైన ముడిపదార్థాల ఉత్పత్తిని పెంచుతాము'' అని ఆమె పేర్కొన్నారు.అమెరికా నిర్ణయాన్ని ప్రపంచ (మిగతా 3లో...)

## ప్రగతి భవన్‌కు చేరుకున్న కేసీఆర్

హైదరాబాద్,మే 06, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా నుంచి పూర్తిగా కోలుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఇవాళ ప్రగతి భవన్ చేరుకున్నారు. ఏప్రిల్ 19న సీఎం కేసీఆర్ కరోనా బారినపడ్డారు. స్వల్ప లక్షణాలుండటంతో వైద్యుల సూచన మేరకు ఆయన గజ్వేల్‌లోని తన వ్యవసాయ క్షేత్రంలో ఐసోలేషన్‌లో ఉన్నారు. రెండు రోజుల క్రితం సీఎం కేసీఆర్ కరోనా నుంచి పూర్తిగా కోలుకున్నట్టు ఆయన వ్యక్తిగత వైద్యుడు ఎంవీ రావు ప్రకటించారు. ఈ నేపథ్యంలో 20 రోజుల తర్వాత సీఎం కేసీఆర్ ప్రగతి భవన్‌కు చేరుకున్నారు.ముఖ్యమంత్రికి ఆయన వ్యక్తిగత వైద్యుడు ఎంవీరావు ఆధ్వర్యంలోని వైద్య బృందం మంగళవారం కొవిడ్ పరీక్షలు నిర్వహించింది. ర్యాపిడ్ యాంటిజెన్‌తోపాటు ఆర్టీపీసీఆర్ పరీక్షల్లో నెగెటివ్ వచ్చింది. రక్తపరీక్షల రిపోర్టులు కూడా సాధారణంగా ఉన్నట్టు తేలింది. దీంతో సీఎం కేసీఆర్ కరోనా నుంచి పూర్తిగా కోలుకొన్నట్టు వైద్యులు నిర్ధారించారు.

## వైద్యారోగ్యశాఖ అధికారులతో సీఎం కేసీఆర్ సమీక్ష

హైదరాబాద్: వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సీఎం కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. కరోనా నుంచి కోలుకున్న తర్వాత ఆయన ప్రగతిభవన్‌కు వెళ్లారు. ప్రగతి భవన్‌లోనే ఈ సమీక్ష నిర్వహించారు. 18 ఏళ్లు పైబడిన వారికి వ్యాక్సినేషన్‌పై చర్చిస్తున్నారు. వీకెండ్ లాక్‌డౌన్‌పైనా అధికారులతో సీఎం కేసీఆర్ మంతనాలు జరుపుతున్నారు. ఇటీవల కాలంలో కరోనా కేసులు పెరుగుతుండటంతో వ్యాక్సిన్ పంపిణీ ప్రక్రియను ముమ్మరం చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే 45 ఏళ్లు దాటిన వారికి రాష్ట్రంలో వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమం జరుగుతోంది.



## బీజేపీపై మమత ఫైర్

కోల్‌కతా, మే 06, ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ బెంగాల్‌లో తమ ప్రభుత్వం ఏర్పడి ఇంకా 24 గంటలు కూడా గడవలేదని, కానీ బీజేపీ నేతలు రాష్ట్రంలో విస్తృతంగా తిరుగుతూ రెచ్చగొట్టే కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలపై గురువారం కోల్‌కతాలో ఆమె మాట్లాడుతూ ప్రజా తీర్పును భారతీయ జనతా పార్టీ నేతలు అంగీకరించడం లేదని, అందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. "బీజేపీ నేతలు రాష్ట్రమంతా తిరుగుతూ అసాధారణ పరిస్థితులకు ప్రజలను రెచ్చగొడుతున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి 24 గంటలు కూడా కాలేదు. (మిగతా 2లో...)

## కేరళలో 8 రోజులు సంపూర్ణ లాక్‌డౌన్



తిరువనంతపురం, మే 6, ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో కరోనా కేసులు శరవేగంగా పెరుగుతున్నాయి. రోజూ లక్షల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. వేలల్లో మరణాలు సంభవిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పలు రాష్ట్రాలు నైట్ కర్ఫ్యూలు, కంప్లీట్ కర్ఫ్యూలు, వీకెండ్ లాక్‌డౌన్‌లు, సంపూర్ణ లాక్‌డౌన్‌ల వంటి ఆంక్షలు విధిస్తున్నాయి. తాజాగా కేరళ ప్రభుత్వం కూడా రాష్ట్రంలో సంపూర్ణ లాక్‌డౌన్ విధించింది.రాష్ట్రంలో ఎనిమిది రోజులపాటు సంపూర్ణ లాక్‌డౌన్ విధిస్తున్నామని, ఈ నెల 8న ఉదయం ఆరు గంటల నుంచి 16న అర్ధరాత్రి వరకు లాక్‌డౌన్ అమల్లో ఉంటుందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు. కరోనా సెకండ్ వేవ్‌లో భాగంగా కేసులు పెరుగుతుండటంతో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఆయన వెల్లడించారు.

## ఆర్ఎల్డీ అధినేత, కేంద్ర మాజీ మంత్రి అజిత్ సింగ్ కరోనాతో కన్నుమూత



న్యూఢిల్లీ, మే 6, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా కాటుకు మరో రాజకీయ ప్రముఖుడు ప్రాణాలొదిరారు. కేంద్ర మాజీ మంత్రి, రాష్ట్రీయ లోక్‌దళ్(ఆర్ఎల్డీ) అధ్యక్షుడు చౌదరి అజిత్ సింగ్ కరోనాతో కన్నుమూశారు. 82 ఏండ్ల అజిత్ సింగ్ ఏప్రిల్ 22న కరోనా బారినపడ్డారు. అప్పటినుంచి గురుగ్రామ్‌లోని మేదాంత దవాఖానలో చికిత్స పొందుతున్నారు. అయితే ఊపిరితిత్తులలో ఇన్‌ఫెక్షన్ కారణంగా మంగళవారం రాత్రి ఆయన పరిస్థితి ఆందోళనకరంగా మారింది. పరిస్థితి విషమించడంతో గురువారం తెల్లవారుజామున తుది శ్వాసవిడిచారు. మాజీ ప్రధాని చౌదరీ చరణ్ సింగ్ కుమారుడైన అజిత్ సింగ్.. కేంద్ర విమానయాన శాఖ మంత్రిగా కూడా పనిచేశారు.అజిత్ సింగ్ 1939లో జన్మించారు. ఆయన ఐఐటీ ఖరగ్‌పూర్, ఇల్లినాయిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (చికాగో)లో ఉన్నత విద్య అభ్యసించారు. అమెరికాలో 15 ఏండ్లపాటు కంప్యూటర్ ఇండస్ట్రీలో పనిచేసిన ఆయన.. తన తండ్రి చరణ్ సింగ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశానికి తిరిగి వచ్చారు. 1986లో తొలిసారిగా రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని బాఘ్‌పట్ నియోజకవర్గం నుంచి ఏడు సార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు.మాజీ ప్రధాని వీపీ సింగ్ ప్రభుత్వంలో కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రిగా, పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆహార శాఖ మంత్రిగా పనిచేశారు. 1996లో కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చి రాష్ట్రీయ లోక్‌దళ్ పార్టీ (ఆర్ఎల్డీ)ని స్థాపించారు. అనంతరం 2001లో వాజపేయి ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేశారు. 2003 వరకు ఎన్‌డీఏ భాగస్వామిగా ఉన్నారు. 2004లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వానికి మద్దతు పలికారు. తెలంగాణ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

## మోదీకి థ్యాంక్స్ చెప్పిన కేజ్రీవాల్..

న్యూఢిల్లీ,మే 6, ప్రజాపాలన ప్రతినిధి: దేశ రాజధాని ఢిల్లీకి 730 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్ అందించడంపై ప్రధాని నరేంద్ర మోదీకి ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రాణవాయువు లేక అల్లాడుతున్న ఢిల్లీ ప్రజలకు నిన్న ఆక్సిజన్ సరఫరా కావడంతో సీఎం హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఇవాళ ఆయన ప్రధానమంత్రికి లేఖ రాశారు. "రోజువారీగా ఢిల్లీకి 700 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్ వినియోగం అవుతోంది. రోజువారీ ప్రాతిపదికన ఢిల్లీకి 700 మెట్రిక్ టన్నులు ఇవ్వాలని వేము కోరుతూ వస్తున్నాం. నిన్న తొలిసారి ఢిల్లీకి 730 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్ అందింది..." అని కేజ్రీవాల్ తన లేఖలో పేర్కొన్నారు. దేశ రాజధానికి ప్రతి రోజూ ఇంతే మొత్తంలో ఆక్సిజన్ సరఫరా చేయాలంటూ ఆయన ప్రధానికి (మిగతా 2లో...)

## బీజేపీకి మరో ఎదురుదెబ్బ

లక్నో, మే 6, ప్రజాపాలన ప్రతినిధి: ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు సాధించలేక డీలాపడ్డ బీజేపీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. అధికారంలో ఉన్న ఉత్తరప్రదేశ్‌లో చేదు అనుభవం ఎదురయ్యింది. జిల్లా పరిషత్ ఎన్నికల్లో ప్రతిపక్ష సమాజ్‌వాదీ పార్టీ కంటే వెనుకంజలో నిలిచింది. మొత్తం 3,050 స్థానాలకు గాను బీజేపీ మద్దతుదారులు కేవలం 599 స్థానాల్లోనే గెలిచారు. సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ) 790, బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ)354 సీట్లల్లో పాగా వేశాయి. ఇక కాంగ్రెస్ పార్టీ 60 స్థానాల్లో జెండా ఎగురవేసింది. 1,247 స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. ప్రధానమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న లోక్‌సభ స్థానం వారణాసి, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సొంత జిల్లా



గోరఖ్‌పూర్‌లోనూ బీజేపీని ప్రజలు తిరస్కరించడం గమనార్హం. కీలకమైన జిల్లాల్లో ఆ పార్టీ ప్రజల మనసులను గెలుచుకోలేక పోయింది. రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు, మరణాలు పెరుగుతున్నాయి. వైరస్‌ను కట్టడి చేయడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమయ్యిందన్న ఆరోపణలు న్నాయి. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఇకమీదట అయినా మేల్కొనకపోతే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తప్పదని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

| పార్టీ | సీట్లు |
|---|---|
| బీజేపీ | 599 |
| ఎస్పీ | 790 |
| బీఎస్పీ | 354 |
| కాంగ్రెస్ | 60 |
| ఇతరులు | 1,247 |
| మొత్తం | 3,050 |



# ఎమ్మెల్యే కందాల కుటుంబానికి పొంగులేటి పరామర్శ





ఖమ్మం వే 6 (ప్రజాపాలన ప్రతినిధి) :కూసుమంచి: సోదరుడి మరణంతో బాధపడుతున్న పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి కుటుంబాన్ని ఖమ్మం మాజీ ఎంపీ, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం పరామర్శించారు. ఎమ్మెల్యే సోదరుడు కందాల జితేందర్రెడ్డి గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ పొంగులేటి రాజుపేట ఎమ్మెల్యే స్వగ్రామానికి వెళ్లారు. మృతి చెందిన కందాల జితేందర్రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. జితేందర్రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం ఎమ్మెల్యే ఉపేందర్రెడ్డిని పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

బొర్రా కుటుంబానికి పొంగులేటి పరామర్శ

వైరా: తండ్రిని కోల్పోయి దుఃఖంలో ఉన్న రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ కుటుంబాన్ని ఖమ్మం మాజీ ఎంపీ, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం పరామర్శించారు. మృతి చెందిన మాజీ సర్పంచ్, టీఆర్ఎస్ నాయకులు బొర్రా వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలవమాల వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వెంకటేశ్వర్లు మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బొర్రా రాజశేఖర్ను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. వైరా మేజర్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి సర్పంచ్గా వెంకటేశ్వర్లు అందించిన సేవలను మాజీ ఎంపీ పొంగులేటి కొనియాడారు. అనంతరం ఇటీవల మృతి చెందిన మాజీ సర్పంచ్ శీలం కర్నాకర్రెడ్డి దంపతుల కుటుంబాన్ని పరామర్శించారు. మృతి చెందిన కర్నాకర్రెడ్డి ఆయన భార్య చిత్రపటాలకు పూలమాల వేసి నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎంపీ పొంగులేటి వెంట వైరా మునిసిపాలిటీ చైర్మన్ సూతగాని జయపాల్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు దార్న శేఖర్ ఉన్నారు.

తల్లాడలో మృతుల కుటుంబాలకు పొంగులేటి పరామర్శ

తల్లాడ: ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను ఖమ్మం మాజీ ఎంపీ, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం పరామర్శించారు. పినపాకలో మృతి చెందిన మాజీ సొసైటీ చైర్మన్ గుర్రం వెంకటేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించారు. వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కుమారుడి మరణంతో బాధపడుతున్న మాజీ సర్పంచ్ శేషగిరిరావు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. మృతుడు గుర్రం కాంతారావు చిత్రపటానికి పూలవమాల వేసి నివాళ్లు అర్పించారు. మృతి చెందిన మాజీ సొసైటీ చైర్మన్ దగ్గుల కృష్ణారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం కరోనా పాజిటివ్ కారణంగా హోం క్వారంటైన్లో ఉన్న తల్లాడకు చెందిన ఎర్రి నర్సింహారావు, రోబోలను మాజీ ఎంపీ పొంగులేటి ఫోన్లో పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని, మెరుగైన వైద్యం తీసుకోవాలని, నిరంతరం డాక్టర్ల సలహాలు, సూచనలు తీసుకోవాలని సూచించారు. త్వరగా కరోనా నుంచి కోలుకోవాలని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివానరెడ్డి ఆకాంక్షించారు.



## బొల్లారం మున్సిపల్ ల్లో ఉచిత కోవిడ్ కిట్ల పంపిణీ, కౌన్సెలింగ్ సెంటర్ ను, ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి

బొల్లారం మున్సిపాలిటీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశానుసారం బొల్లారం మున్సిపాలిటీ లో కోవిడ్ ఓ పి సేవలు మరియు ఉచిత కోవిడ్ మందుల కిట్ ల పంపిణీ, కౌన్సెలింగ్ సెంటర్ ను ప్రారంభించిన చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న కరోనా కేసులను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి ఆదేశానుసారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కౌన్సెలింగ్ సెంటర్ ప్రారంభించామని,అదేవిధంగా ఉచిత కోవిడ్ మందుల కిట్ లు అందుబాటులో ఉన్నాయని,వార్డులవారిగా ఆరోగ్య సిబ్బంది వచ్చి ఫీవర్ సర్వే చేసి మందుల కిట్ లు పంపిణీ చేయాలని ఆదేశించారు.అలాగే ప్రతిఒక్కరు మాస్కులు ధరించి, సామాజిక దూరం పట్టించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజేంద్ర కుమార్, ఆర్ ఓ శ్రీధర్,డాక్టర్ రాధిక,పర్యావరణ ఇంజినీర్ సాయికిరణ్ రెడ్డి,శానిటేషన్ ఇన్స్పెక్టర్ వినోద్,ఏ యన్ యం వర్కర్లు, బిల్ కలెక్టర్ లు,ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆర్ పి లు పాల్గొన్నారు.

## కరోనా పేషెంట్ కు 20 వేలు అందజేసిన కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి



మేడిపల్లి, మే6 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని గణేష్ నగర్ కాలనీకి చెందిన సిహెచ్ కొమురయ్య కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. కొవిడ్ పరీక్షలు చేసుకోగా పాజిటివ్ అని నిర్ధారణ అయింది. ఈ విషయం 26వ డివిజన్ కార్పొరేటర్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కొమురయ్య వైద్య ఖర్చుల కోసం తన వంతు సహాయంగా కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి 20 వేల రూపాయలను అందజేశారు. సంబంధిత హాస్పటల్ సిబ్బందితో మాట్లాడి పేషెంట్కు ధైర్యం చెప్పడం జరిగింది. ఇలాంటి పేద వారికి సాయం చేయాలని మంచి మనసు, మానవ దృక్పథం ఉన్నవారుఎవరైనా దాతలు సహాయం చేయాలని అనుకుంటే కింద ఉన్న ఫోన్ నెంబర్ కి ఫోన్ చేసి సంప్రదించగలరు 9014234187

## జర్నలిస్టులను ఫ్రంట్ లైన్ వారియర్స్ గా గుర్తించాలి

### మందమర్రి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సలామొద్దీన్



మందమర్రి, మే 06, ప్రజాపాలన ప్రతినిధి: జర్నలిస్టులను ఫ్రంట్ లైన్ వారియర్స్ గా గుర్తించాలని మందమర్రి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సలామొద్దీన్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం అహర్నిశలు శ్రమించి తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా అనేక కథనాలు రాసి రాష్ట్ర అవతరణ కోసం ముఖ్య భూమిక పోషించిన జర్నలిస్టుల కు కరోనా నేపథ్యం లో ఆదరణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యప్రదేశ్,ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు గుర్తించిన విధంగానే జర్నలిస్టులతో పాటు వారి కుటంబీకులను తెలంగాణ ప్రభుత్వం కూడా ఫ్రం ట్ లైన్ వారియర్స్ గా గుర్తించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు విధి నిర్వహణలో భాగంగా ఆయా ప్రాంతాలలో ప్రజా సంబంధిత వార్తలో తో పాటు కరోనా వార్తలు సేకరిస్తూ వైరస్ బారిన పడుతున్నారని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 26 మంది కి పైగా జర్నలిస్టులు కరోనా వైరస్ బారినపడి మృత్యువాత పడ్డారని పేర్కొన్నారు. . అనేక మంది జర్నలిస్టులు చికిత్స పొందుతున్నారని అన్నారు. జర్నలిస్టులు వైరస్ బారిన పది మరణిస్తే వారి కుటుంబాలు రోడ్డున పడి అల్లాడుతు న్నాయని అన్నారు. వైరస్ బారిన పడి చికిత్స పొందుతున్న జర్నలిస్టులకు ప్రభుత్వం కార్పొరేటర్ ఆస్పత్రుల్లో మెరుగైన చికిత్స అందించెల ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కరోనా వైరస్ బారిన పడి మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు అక్రి డే ష న్ తో సంబంధం లేకుండా 25 లక్షల రూపాయల ఆర్థిక సహాయం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టును ఫ్రంట్ లైన్ వారియర్స్ గుర్తించి మెరుగైన వైద్య చికిత్సలు అందేలా చూడాలని కోరారు. అదేవిధంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అక్రిడేషన్ కు సంబంధం లేకుండా ప్రతి జర్నలిస్ట్ కు 50 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. లేని ఎడల జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు

## త్వరలో పటాన్ చేరులో ఐదు కోట్ల రూపాయలతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి :ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్ చేరు, మే 06, ప్రజాపాలన ప్రతినిధి:నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చేరు ప్రయాణ ప్రాంగణం సమీపంలో 5 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతన సాంకేతిక తో ఫుట్ ఓవర్ బ్రిడ్జ ఏర్పాటు చేయబోతున్నట్లు స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.గురువారం సాయంత్రం స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ప్రయాణ ప్రాంగణం వద్ద బ్రిడ్జి ఏర్పాటు చేయదలచిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పటాన్చెరు ప్రయాణ ప్రాంగణం జాతీయ రహదారికి ఆనుకుని ఉండడంతో నిత్యం లక్షలాది వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయని తెలిపారు. రోడ్డు దాటేందుకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు పలు సందర్భాల్లో రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో 5 కోట్ల రూపాయల బల్దియా నిధులతోఎస్కలేటర్, లిఫ్ట్ లతో కూడిన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మించేందుకు ప్రతిపాదనలుసిద్ధం చేసినట్లు తెలిపారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

## ప్రవేట్ హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలి



పటాన్ చేరు, మే 06 ప్రజాపాలన ప్రతినిధి :కరోనా కట్టడిలో చేతులెత్తేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం యదేచ్ఛగా వసూళ్లకు పాల్పడుతున్న ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లను చూసి చూడనట్లు వ్యవరిస్తుందని, బంగారు తెలంగాణ అంటే ఇదేనేమో అని శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మన్, భారతీయ జనతా పార్టీ నాయకుడు బలరాం అన్నారు, ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ కరోనా వైరస్ బారినపడి హాస్పిటల్లో బ్రతకాలంటే లక్షలకు లక్షలు వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొందాని, డబ్బు కట్టలేని స్థితిలో ప్రాణాలను వదులుతున్న పరిస్థితి నెలకొన్నదని, ఇదే అదునుగా తీసుకుని హాస్పిటల్లా యాజమాన్యం భారీ ఎత్తున వసూళ్లకు పాల్పడుతున్నరని, ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరం వెంటనే వసూళ్లకు పాల్పడుతున్న ప్రైవేటు యాజమాన్యని కట్టడి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ ఆయన చేశారు, లేనిపక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలి


### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్



ఆసిఫాబాద్ మే06(ప్రజా పాలన,మంచిర్యల జిల్లా ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ, యువకుల కోసం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న రుణాలను వెంటనే మంజూరు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కార్తీక్ మాట్లాడుతూ 2018 -19 ఆర్థిక సంవత్సరంలో రుణాల కోసం జిల్లా వ్యాప్తంగా జిల్లాలోని అనేక మంది యువతీ, యువకులు, బ్లాక్ ఆస్తులు చేసుకున్నారని, కానీ నేటి వరకు అర్హులైన వారికి రుణాలు మంజూరు కాకపోవడంతో నిరుద్యోగులు చాలామంది నష్టపోతున్నారని అన్నారు. ప్రైవేటు లో తీసుకువచ్చిన రుణాలతో అధికంగా అప్పుల భారం పడుతుందన్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి త్వరగా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే సంబంధిత జిల్లా అధికారులు స్పందించి నిరుద్యోగులకు ఎస్సీ కార్పొరేషన్ రుణాలను మంజూరు చేయాలని కోరారు. లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## రోగ నిర్ధారణ పరీక్ష హబ్ డయాగ్నోస్టిక్ కేంద్రం ప్రారంభం...

జగిత్యాల, మే 06 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని బస్ డిపో సమీపంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 3 కోట్ల రూపాయల నిధులతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రోగ నిర్ధారణ పరీక్ష హబ్ డయాగ్నోస్టిక్ కేంద్రాన్ని మరియు స్టాక్ మాడల్ భవనాన్ని జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం 16 లక్షల 60 వేల నిధులతో జగిత్యాల వైరాలజీ లాబొరేటరీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్తరాది రాష్టాలతో సమానంగ వ్యాక్సిన్ తెచ్చేల కేంద్రంపై ఒత్తిడి తేవాలని బీజేపీ ఎంపీలు అర్వింద్ బండి సంజాయ్ లను కోరారు. టెస్ట్ కిట్లు వ్యాక్సిన్ మందుల కొరతకు కేంద్రమే కారణమన్నారు. ఆక్సిజన్ కొరత ఉన్న నేపథ్యంలో కేంద్రం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండ నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందన్నారు. వసంత మాట్లాడుతూ మన జాగ్రత్తలో మనం ఉండాలని కరోన సోకిన ఆత్మ విశ్వాసంతో ఉండి కరోనాను జయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ కమిషనర్ వాకాటి అరుణ సంయుక్త కలెక్టర్ అరుణశ్రీ జిల్లా వైద్యాధికారి పుప్పాల శ్రీధర్ ఆర్డీవో మాధురి వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ సూపరింటెండెంట్ సూదక్షిణ దేవి స్థానిక కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్ కౌన్సిలర్లు పిట్ట ధర్మరాజు కుసరి అనిల్ ఎఫ్సిఎస్ డైరెక్టర్ అరుముళ్ల పవన్ నాయకులు భోగ ప్రవీణ్ ప్రశాంత్ రావు ఒంటిపులి రాము జుంబర్తి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## మోదీకి థ్యాంక్స్ చెప్పిన కేజ్రీవాల్..

(మొదటి పేజీ తరువాయి)

విజ్ఞప్తి చేశారు. "ఢిల్లీ ప్రజల తరపున మీకు హృదయపూర్వక ధన్యవాదాలు. రోజువారిగా కనీసం ఇంతే మొత్తంలో అయినా ఆక్సిజన్ ఇవ్వాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. దీనికంటే ఇంకా ఏమాత్రం తగ్గించకూడదు. ఢిల్లీ మొత్తం మీకు రుణపడి ఉంటుంది.." కేజ్రీవాల్ పేర్కొన్నారు. కాగా ఢిల్లీలోని ఆస్పత్రులతో పాటు పరిసర ప్రాంతాల ఆస్పత్రులు ఆక్సిజన్ లేక తీవ్రంగా సతమతమవుతున్న విషయం తెలిసిందే. ఈ నెల 1న ఆక్సిజన్ సకాలానికి అందకపోవడంతో ఢిల్లీలో బాత్రా ఆస్పత్రిలో ఓ సీనియర్ వైద్యుడు సహా 12 మంది కొవిడ్ పేషెంట్లు ప్రాణాలు కోల్పోయారు. కొరత కారణంగా జైపూర్ గోల్డెన్ ఆస్పత్రిలో 20 మంది, సర్ గంగారాం ఆస్పత్రిలో 25 మంది చనిపోయిన రెండు వారాల లోపే బాత్రా ఆస్పత్రిలో ఆక్సిజన్ లేక పేషెంట్లు అల్లాడిపోయారు.

## బీజేపీపై మమత ఫైర్

(మొదటి పేజీ తరువాయి)

కానీ బీజేపీ నేతలు లేఖలు పంపుతున్నారు. గ్రూపులను పంపుతున్నారు. పెద్ద ఎత్తు నేతలు వస్తున్నారు. నిజానికి వారు ప్రజా తీర్పును గౌరవించడం లేదు. నేను వారికి విజ్ఞప్తి చేసేది ఒక్కటే. దయచేసి ప్రజా తీర్పును గౌరవించండి" అని మమతా బెనర్జీ అన్నారు.

## గ్రామాల్లో కరోనా కట్టడికి ఇంటింటి సర్వే



మల్లాపూర్, మే 06 ప్రజాపాలన ప్రతినిధి :మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో కరోనా ప్రజలకు సోకి విలయతాండవం చేస్తూ ప్రజల మరణాలకు గురిచేస్తుంది. మరణాలకు దారితీస్తున్న కరోనా కట్టడికి మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఇంటింటిలోని వ్యక్తుల ఆరోగ్య పరిశీలన సర్వేను చేపట్టింది. గ్రామ కార్యదర్శులు, ఏఎన్ఎంలు అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు ఈ సర్వేలో పాల్గొంటున్నారు. సర్వేలో భాగంగా గురువారం కుస్థాపూర్, రత్నపూర్, సిరిపూర్ గ్రామాల్లో కరోనా సర్వే చేపట్టారు. సర్వే చేస్తున్న సమయంలో ఆకస్మికంగా ఆర్డీవో వినోద్ కుమార్, ఎంపిడివో రాజ శ్రీనివాస్ వచ్చి కరోనా సర్వేను పరిశీలించారు. కరోనా నివారణకు చేస్తున్న ఈ సర్వేకు గ్రామంలోని ప్రతి ఒక్కరు సహకరిస్తూ, ఎవరికైనా కరోనా లక్షణాలు ఉంటే సర్వే సభ్యులకు తెలిపితే కరోనా సంబంధిత ఔషధాలను పంపిణీ చేస్తారని ఆర్డీవో అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు సరికెల లక్ష్మీ మహిపాల్, మేడి అనూష వినోద్, ఏఎన్ఎం సుహాసిని, పంచాయతీ కార్యదర్శి జామీల్, అంగన్వాడీ టీచర్లు ఆమెటి శ్రీలత, దాసరి లక్ష్మి, సుద్దాల కృష్ణవేణి, పంచాయతీ కారోబార్ శ్రీనివాస్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత్‌కు అమెరికా మద్దతు!

(మొదటి పేజీ తరువాయి)

ఆరోగ్య సంస్థ డీజీ ట్రెడ్రోస్ అథానోమ్ గెబ్రియోసిస్ స్వాగతించారు. అమెరికా నిర్ణయం చారిత్రకమని ఆయన వ్యాఖ్యానించారు. కొవిడ్‌పై పోరులో ఇదొక మైలురాయిగా నిలుస్తుందన్నారు. మరోపక్క ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ మ్యానిఫ్యాక్చరర్స్ అసోసియేషన్ లాబీ మాత్రం అమెరికా నిర్ణయం నిరాశకు గురిచేసినట్లు పేర్కొంది. "మినహాయింపులు హొఇవ్వడం తెలికే.. ఓ క్లిష్టమైన సమస్యకు ఇదొక తప్పుడు పరిష్కారం" అని విమర్శించింది.మరో పక్క టీకాల మేధో హక్కులపై మినహాయింపులు ఇవ్వాలని అమెరికా అధ్యక్షుడుహొ బైడెన్‌పై భారీ ఒత్తిడి ఉంది. ముఖ్యంగా సంపన్న దేశాలు టీకాలపై గుత్తాధిపత్యం చూపుతున్నాయనే విమర్శలు ఎదుర్కొంటున్నారు. హొదీంతో ఈ దిశగా బైడెన్ కార్యవర్గం అడుగులు వేస్తోంది.

## కోవిడ్-19 మహమ్మారిపై మోదీ సమగ్ర సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

యాక్టివ్ కేసులు ఒక లక్షకు పైగా ఉన్న 12 రాష్ట్రాల్లో పరిస్థితులను అధికారులు వివరించారు. ఈ వ్యాధి తీవ్రత పెనుభారంగా ఉన్న జిల్లాల్లో పరిస్థితులను కూడా తెలియజేశారు.

సమస్యాత్మక జిల్లాలు...

రాష్ట్రాల్లో ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాల పెంపు గురించి కూడా మోదీకి అధికారులు వివరించారు. ఈ మహమ్మారిని కట్టడి చేయడానికి పరిపూర్ణంగా, వేగంగా తీసుకోవలసిన చర్యల గురించి కూడా ఈ సమావేశంలో చర్చించారు. సమస్యాత్మక జిల్లాలను గుర్తించాలని రాష్ట్రాలను కోరాలని మోదీ చెప్పారు. 10 శాతానికి పైగా పాజిటివిటీ రేటు ఉన్న జిల్లాలను, ఆక్సిజన్ లేదా ఐసీయూ బెడ్స్ 60 శాతానికి పైగా నిండిన జిల్లాలను సమస్యాత్మక జిల్లాలుగా పరిగణించాలని రాష్ట్రాలకు తెలియజేయాలని చెప్పారు.

వ్యాక్సినేషన్ ప్రక్రియపై...

మూడో దశ వ్యాక్సినేషన్ ప్రక్రియపై కూడా మోదీ సమీక్షించారు. రాష్ట్రాలకు 17.7 కోట్ల డోసుల వ్యాక్సిన్లను రాష్ట్రాలకు సరఫరా చేసినట్లు అధికారులు మోదీకి తెలిపారు. 45 ఏళ్ళ వయసు పైబడినవారిలో సుమారు 31 శాతం మంది కనీసం ఒక మోతాదు వ్యాక్సిన్‌ను వేయించుకున్నట్లు తెలిపారు. రాష్ట్రాల వారీగా వ్యాక్సిన్లు వృథా అవుతున్న తీరును పరిశీలించారు. వ్యాక్సినేషన్ చురుగ్గా జరగాలని, ఈ వేగాన్ని తగ్గించకూడదని రాష్ట్రాలకు చెప్పాలని మోదీ ఆదేశించారు. అష్ట దిగ్బంధనాలు అమల్లో ఉన్నప్పటికీ వ్యాక్సినేషన్‌కు అంతరాయం కలుగకూడదని చెప్పారు. వ్యాక్సినేషన్‌లో పాల్గొనే హెల్త్‌కేర్ వర్కర్లను వేరొక విధులకు మళ్ళించరాదని తెలిపారు.

ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, నిర్మల సీతారామన్, డాక్టర్ హర్షవర్ధన్, పీయూష్ గోయల్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



రామచంద్రాపురం, మే 06, ప్రజాపాలన ప్రతినిధి:మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నారని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.గురువారం సాయంత్రం భారతి నగర్ డివిజన్ పరిధిలోని బాంబే కాలనీలో నిరుపేద ముస్లిం కుటుంబాల కు రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే మొట్టమొదటి సారిగా షాదీ ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని అన్ని మతాలవారు తమ పండుగలను సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలన్న సమున్నత లక్ష్యంతో బతుకమ్మ చీరలు, రంజాన్, క్రిస్మస్ కానుకలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, తెరాస పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ ఉన్న నేపథ్యంలో ఇంటింటి సర్వే



పరిగి, 6 మే ప్రజాపాలన ప్రతినిధి :వికారాబాద్ జిల్లా, దోమ మండల పరిధిలోని మైలారం, గ్రామపంచాయతీ పరిధిలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కోవిడ్ ఉన్న నేపథ్యంలో ఇంటింటి సర్వే నిర్వహిచడం జరిగిందని సర్పంచ్ కె. రాజు నాయక్ , పంచాయతీ కార్యదర్శి అంజమ్మ అన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కోవిడ్ కు సంబందిచిన టెస్టులు సుమారు గురువారం ఒక రోజే సుమారు 45కుంటుంబాలు సర్వే చేసినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్సింలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ కేర్ సెంటర్ కు ఆక్సీజన్ కాన్సెన్ట్రేటర్ లు అందజేత

మేడిపల్లి, మే6 (ప్రజాపాలన ప్రతినిధి) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మేడిపల్లి కోవిడ్ కేర్ సెంటర్ లో అమెజాన్ వెబ్ సర్వీస్ వారి సహకారంతో స్రుజీ ఇంపాక్ట్ ఫౌండేషన్ అను స్వచ్చంద సంస్థ వారు 10 ఆక్సీజన్ కాన్సెన్ట్రేటర్ లను మేయర్ జక్క వెంకట్ రెడ్డి చేతుల మీదుగా కోవిడ్ కేర్ సెంటర్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కౌడే పోచయ్య, సుభాష్ నాయక్, నాయకులు పప్పుల అంజి రెడ్డి, బైటింటి ఈశ్వర్ రెడ్డి,బొడిగే కృష్ణ గౌడ్, బండారు రవీందర్, జావిద్ ఖాన్, కోవిడ్ వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హాట్ స్పాట్ లుగా మారుతున్న కిరాణా షాపులు

హైద్రాబాద్, మే 6, :కంటికి కనిపించని శత్రువు కరోనా వైరస్ మానవాళిని ప్రమాదంలో పడేసింది. చాపకింద నీరులా విస్తరిస్తూ ప్రాణాలు తీస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే లక్షల మందిని పొట్టనపెట్టుకుంది. ఇంకా ఎంతమందిని బలితీసుకుంటుందో తెలియదు నిత్యావసరాలు అమ్మే షాపులకు(కిరాణ షాపులు) మాత్రం ప్రభుత్వాలు అనుమతి ఇచ్చాయి. ఈ వెసులుబాటే ఇప్పుడు కొత్త సమస్యకు దారితీసింది. కిరాణ షాపులు కరోనా కేంద్రాలుగా మారుతున్నాయనే వార్త ఆందోళనకు గురి చేస్తోంది. హైదరాబాద్ లో బస్తీలు, కాలనీల్లో ఉన్న చిన్న చిన్న కిరాణా షాపులు కరోనా వైరస్‌కు కేంద్రంగా మారుతున్నాయని అధికారులు గుర్తించారు.

బేగంబజార్, మలక్‌పేట్ గంజ్ హోల్‌సేల్ మార్కెట్ వ్యాపారుల నుంచి చిరు వ్యాపారులకు వైరస్ విస్తరిస్తుంది. వీరి ద్వారా వారి కుటుంబ సభ్యులకు, కాలనీల్లోని కొనుగోలుదారులకు వైరస్ సోకుతుండటం ఆందోళన కలిగిస్తోంది.ముఖ్యంగా శివారు ప్రాంతాల్లోని బస్తీలు, కాలనీల్లోని చిన్న చిన్న కిరాణా షాపు నిర్వాహకుల్లో చాలా మందికి కరోనాపై సరైన అవగాహన లేదు. వీరు హోల్ సేల్ దుకాణాల నుంచి వస్తువులు తెచ్చిన తర్వాత వాటిపై శానిటైజ్ స్ప్రేలు చల్లడం లేదు. కనీసం షాపునకు వచ్చిన వారు సామాజిక దూరం పాటిస్తున్నారో..? లేదో కూడా చూడటం లేదు. అంతే కాదు వీరిలో ఎవరికి..? ఏ ఆరోగ్య సమస్య ఉందో..? గుర్తించక పోవడం..ఆయా వస్తువులనే నేరుగా కొనుగోలుదారుల చేతికి అందిస్తుండటం..వారు ఇచ్చిన నగదును నేరుగా తీసుకోవడం వల్ల ఒకరి నుంచి మరొకరికి వైరస్ సోకుతున్నట్లు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.జల్‌పల్లి, పహడీషరీఫ్‌కు చెందిన ఇద్దరు వ్యక్తుల వల్ల మలక్‌పేటగంజ్‌లోని ముగ్గురు వ్యాపారులకు కరోనా సోకింది. ఇటీవల నమోదవుతున్న కేసుల్లో చాలా వరకు మలక్‌పేట్‌గంజ్ మూలాలే ఉండటం ఆందోళన కలిగిస్తుంది. . ఇదే కిరాణా షాపు నుంచి సుమారు 25 కుటుంబాలు వస్తువులను కొనుగోలు చేస్తుంటాయి. దీంతో వారంతా ఆందోళన చెందుతున్నారు. లింగోజిగూడ డివిజన్ భాగ్యనగర్ కాలనీకి చెందిన బియ్యం వ్యాపారి(40)కి కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో ఆయన కుటుంబంలోని నలుగురు సభ్యులను హోం క్వారంటైన్ చేశారు. కిరాణా షాపులకు బియ్యం సరఫరా చేసి, డబ్బుల వసూళ్లకు వెళ్తుంటారు. ఈ క్రమంలో ఆయనకు వైరస్ సోకి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.కిరాణ షాపులు కరోనా కేంద్రాలుగా మారుతున్న ఘటనలు అధికారులను, ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. కిరాణ షాపుల ద్వారానే కరోనా వైరస్ విస్తరిస్తోందనే విషయం భయపెడుతోంది. ఈ క్రమంలో అధికారులు కిరాణ షాపుల నిర్వాహకులను అప్రమత్తం చేశారు. జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వస్తువులు కొని తెచ్చే సమయంలో, అమ్మే సమయంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు.

## రంజాన్ పండుగ సందర్భంగా గిప్టులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజాయ్ కుమార్




జగిత్యాల, మే 06 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఇస్లాంపురా పురానిపెట్ తదితర మజిధులలో రంజాన్ పండుగ గిప్టులను ముస్లిం సోదరులకు బట్టలు ఖార్జురా తదితర గిప్టులను ఎమ్మెల్యే డా. సంజాయ్ కుమార్ అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ముస్లింలను దృష్టిలో పెట్టుకొని రంజాన్ సందర్భంగా సహాయం చేయాలనే మంచి ఆలోచనలో ఈ సంక్షేమ పథకం అమలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కప్పల శ్రీకాంత్ గట్టు సతీష్ బోగ ప్రవీణ్ అదిల్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మైత్రీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




గుమ్మడిదల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరాన్ని నిర్వహించారు,ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్.ఐ. విజయకృష్ణ,జడ్పీటీసీ కుమార్ గౌడ్,గుమ్మడిదల సర్పంచ్ నర్సింహారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, కరోనా విపత్కర పరిస్థితుల్లో నిలోఫర్ హాస్పిటల్ వారు గర్భిణీ స్త్రీలకు మరియు తలసేమియా వ్యాధి బాధితులకు రక్తం అత్యవసరం ఉందనే విషయాన్ని మైత్రీ ఫౌండేషన్ కు తెలుపగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక యువకులు 25 మంది స్వచ్చందంగా రక్తదానం శిబిరంలో పాల్గొని,రక్తదానం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మైత్రీ ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయకుమార్ సభ్యులు మ్యాకల మహేష్ కుమార్,నవీనసాగర్,ఐనవోలు వేంకటరెడ్డి,నల్ల శ్రీనివాసగౌడ్,కంది రాము,పడమటి నిఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కరోనా నిర్ధారణ కాగానే హాస్పిటల్లో చేరాలి:ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి మే 6 ప్రజా పాలన ప్రతినిధి:కరోనా వ్యాధి నిర్ధారణ కాగానే వెంటనే హాస్పిటల్లో చేరి చికిత్స తీసుకోవాలని నిర్లక్ష్యం చేస్తే విలువైన ప్రాణాలు కోల్పోతారని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు.గురువారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ కరోనా వ్యాధి రెండవ విడత విస్తృతంగా వ్యాప్తి చెందుతున్న తరుణంలో చాలామంది ఏమీ కాదులే అనుకుని అశ్రద్ధ చేస్తున్నారని ఆ శ్రద్ధ నే ప్రాణాలు తీస్తున్నాయని అన్నారు. కరోనా వైద్యం కోసం మంచిర్యాల జిల్లా మొత్తంలో ఐసోలేషన్ సెంటర్ మన బెల్లంపల్లిలోనే ఉందని గాంధీ హాస్పిటల్ లో అందించే వైద్యం ఇక్కడ అందిస్తున్నారని కావున బయట ప్రైవేట్ హాస్పిటల్ లో తిరిగి డబ్బులు వృధా చేసుకోకుండా అంతేకాకుండా తిరిగి తిరిగి పూర్తిగా విషమించిన తర్వాత బెల్లం పెల్లి కి వచ్చి మరణిస్తున్నారని అలా కాకుండా నిర్ధారణ కాగానే బెల్లంపెల్లిలో అడ్మిట్ అయి చికిత్స తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి తమ తమ ఇళ్లకు చేరుకోవాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రతి ఒక్కరు వేసుకో మాస్కు ధరిస్తూ భౌతిక దూరం పాటించాలి కరోనా వైరస్ బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు.

## ఇంటింటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులపై సర్వే:ఎంపీడీఓ చంద్రశేఖర్



గుమ్మడిదల:మే 06, ప్రజాపాలన ప్రతినిధి:గుమ్మడిదల మండలంలోని మంబాపూర్ గ్రామంలో గురువారం రోజున గ్రామ ప్రజల ఆరోగ్య పరిస్థితి పై ప్రతి ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అని గ్రామాలలో బృందాలుగా ఏర్పడి మండలంలో ప్రతి ఇంటింటికి అధికారులు వెళ్లి ఇంట్లో ఉన్న ప్రతి వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుంటున్నామని,ఎవరు కూడా ఏలాంటి ఆరోగ్య సమస్యలు లేకున్నా అనుమానంతో గుంపులు గుంపులుగా కరోనా పరీక్షల కోసం ఆరోగ్య కేంద్రంకు వెళ్లి లేని రోగం తెచ్చుకోవద్దని ఆయన అన్నారు.ప్రతి కుటుంబం ప్రతిఒక్కరు బాధ్యతయుతంగా వ్యవహరించి తమకు తాముగా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, సామాజిక దూరం పాటిస్తూ, నోటి మాస్కులు,శానీటేజర్లు వాడాలని అత్యవసరం ఐతే తప్ప ఎవరూ కూడా బయట రవ్వొద్దని ఆయన తెలిపారు.ఆరోగ్యం గా ఉంటే ఏదైనా సాదించవచ్చాని,అందుకే పెద్దలు ఆరోగ్యమే మహాభాగ్యం అని ఉరికె అనలేదని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంజర్ల శ్రీనివాస్, ఎంపీఓ దయాకర్ రావు కార్యదర్శి సుదర్శన్,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి జ్వరం సర్వే



మధిర: ప్రజా పాలన ప్రతినిధి ఆరో తేదీమధిర మున్సిపాలిటీ పరిధి కలెక్టర్ ఆదేశాలమేరకు మధిర పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా పట్టణంలోని అన్నీ వార్డుల్లో ఇంటింటికి జ్వరం సర్వే నిర్వహించబడుతుంది.ఈ సర్వేలో మునిసిపల్ డిపార్ట్మెంట్ వారుమరియు హెల్త్ డిపార్ట్మెంట్ వారు మీయొక్క ఇళ్లకు వచ్చినపుడు వారికి సహకరించగలరు, మీలో ఎవరికైనా జ్వరం వచ్చి తగ్గకుండా ఉ ఒడడం .జలుబు.దగ్గు.ఆయాసం.వాసన గుర్తుపట్టకపోవడం మరియు ఒంటి నొప్పులు మొదలైన లక్షణాలు కలిగిన వారు ఉన్నట్లయితే మా యొక్క జ్వరం సర్వే టీం సభ్యులకు తెలియజేసిన ఎడల వారికి కోవిడ్ మందుల కిట్ ను ఉచితంగా ఇచ్చెదరు. కావున పట్టణ ప్రజలందరు ఇట్టి విషయమును గమనించి సర్వే పూర్తి అయ్యేంతవరకు మా యొక్క కోవిడ్ టీమ్ కు సహకరించగలరని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ లత జయకర్, కమిషనర్ అంబటి రమాదేవి కోరారు


**పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)**

అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)

(A Unit of JAC Regn. No. 1047 of 2016)

Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004

https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

**ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి**

బహుజన మిత్రులారా !

జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, పూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగాహన కల్పించడానికి రండి కదలి రండి.

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యాంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.

ఈ ప్రతిపాదలను అంగీకరించే ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) లో సభ్యులుగా చేరి సమాజంలోని అందరికి అవగాహన కల్పించి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలి రండి...

**కమిటీల నిర్మాణం**

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.

ఈ కమిటీలలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.

అ కమిటీలలో కనీసం ఏడు కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిథ్యం కలిగివుంటుంది

బహుజన రాజ్యాధికారం తోనే - దేశాభివృద్ధి సాధ్యం.

ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా ఉంటే మా దృష్టికి తీసుకురండి.

పూలే-అంబేడ్కర్ రాజ్యాధికార సమితిలో భాగస్వాములుగా చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం

జై భీమ్,జై పూలే, జై భారత్

ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 07, మే 2021

# రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా...!

ఆయనకు తెలియకపోతే అధికారులైనా చెప్పాలి. చెప్పకపోతే ఏమవుతుంది? నాయకుడూ ఇబ్బంది పడతాడు, తామూ సమస్యలు ఎదుర్కొంటారు. నిబంధనలు సహకరించని చోట ముఖ్యమంత్రికి నో చెప్పడం బ్యూరోక్రాట్లకు రాకపోతే ఏం జరుగుతుందో వై.ఎస్. హయాంలో జరిగిన వ్యవహారాల కేసుల్లో సహముద్దాయిలుగా కోర్టులకు హాజరవుతున్న అధికారులను అడిగితే చెబుతారు. మంచీ చెడ్డా చూడకుండా, అధినేత చెప్పాడని ఉన్నతాధికారులు తలూపడం మంచిది కాదు. ఆ మాత్రం జీహుజూర్‌కి జాతీయ స్థాయి సివిల్ సర్వీసు పరీక్షలూ, ఎంపికలూ అవసరమా? పెద్దలే ఎస్ బాస్ అంటున్నప్పుడు, కిందిస్థాయి యంత్రాంగం అంతకు మించి ఏమి చేయగలుగుతుంది? ఈటల రాజేందర్ విషయంలో ముఖ్యమంత్రికి ఆత్రుత ఉండవచ్చు. అనుకున్నదే తడవుగా విచారణలూ నివేదికలూ చర్యలూ జరిగిపోవాలని అనుకోవచ్చు. కానీ, హడావుడి పడితే దెబ్బతింటామని, ఆశించిన ప్రయోజనం సిద్ధించదని ఎవరన్నా రాజకీయ హితవరులు ఆయనకు చెబితే బాగుండేది. చెప్పడాలూ వినడాలూ జాన్తా నై అని ఆయన అనుకున్నా, ప్రధాన కార్యదర్శో మరో అధికారో హెచ్చరించి ఉండవలసింది. అట్లా చేయకపోవడం వల్ల ఏమయింది? అసలుకే మోసం వచ్చింది. దొడ్డిదారిని ఆశ్రయించారన్న చెడ్డపేరు వచ్చింది. ప్రభుత్వానికి పరువు పోయింది. ముఖ్యమంత్రి లక్ష్యంగా పెట్టుకున్న వ్యక్తిపై సానుభూతి మరింత పెరిగింది. అసైన్డ్ భూములు, దేవాదాయ భూములు మొదలైనవి ఈటల రాజేందర్ అక్రమంగానో సక్రమంగానో కొనుక్కునో ఆక్రమించుకునో తన ఆస్తుల్లో కలిపేసుకున్నారన్న ఆరోపణకు ఈ మొత్తం వ్యవహారంలో పెద్ద ప్రాధాన్యం లేదు. ఆ ఆరోపణలను ఆధారం చేసుకుని ముఖ్యమంత్రి తన సీనియర్ రాజకీయ సహచరుడితో, సహ ఉద్యమకారుడితో, మంత్రివర్గ సభ్యుడితో ఎట్లా వ్యవహరించారన్నదే ఇక్కడ ముఖ్యం అవుతున్నది. తన పరిపాలనలో అవినీతి అన్నదే ఉండదని, కుటుంబసభ్యులు పాల్పడినా క్షమించేది లేదని కెసిఆర్ తాను ప్రమాణస్వీకారం చేసిన వెంటనే ప్రకటించారు. దాన్ని ఎందరు సీరియస్‌గా తీసుకున్నారో తెలియదు. బహుశా, కెసిఆర్ తన భీషణ ప్రతిజ్ఞను అప్పుడప్పుడు గుర్తుకు తెచ్చుకుని, ఎంపిక చేసిన నిందితులకు ఉద్వాసన చెబుతుంటారేమో తెలియదు. అవినీతిపరులను గుర్తించి వారిని శిక్షించే తీరులో ఒక ప్రత్యేకతను కెసిఆర్ చూపిస్తారు. ఆశ్చర్యకరంగా, తాను పెట్టుకున్న లక్ష్యంపై అవినీతి కథనాలు 'ఇతర' పత్రికలలో వస్తాయి. ఆ మంత్రి ఇంకా పదవిలో ఉండగానే గగ్గోలు మొదలవుతుంది. పత్రికాముఖంగా బర్తరఫ్ చేసినట్టు అన్నమాట. ఈటల రాజేందర్ విషయంలో ఇతర పత్రికలతో, మీడియాతో పాటు పాటు స్వీయ వేదికలలో కూడా కథనాలు ప్రచురితమయ్యాయి. ఒక వ్యక్తిని 'ఇతరుడి'గా ఆయన ప్రకటించే పద్ధతి అది. అది చాలా అవమానకరమైనదని, క్రూరమైనదని ఎవరికన్నా అనిపిస్తే అది వారి సొంత అభిప్రాయం. నిర్దిష్ట లక్ష్యానికి గుణపాఠం చెప్పడం ఒక్కటే కాదు, తక్కిన అందరికీ కూడా హెచ్చరిక చేయడం, విధేయత విధివిధానాలను గుర్తుచేయడం అధినాయకుడి ఉద్దేశ్యం. ఈటల ఉదంతంలో జరిగింది అవిధేయతను శిక్షించడమేనని జనం అర్థం చేసుకున్నారు. అవినీతో, ఆక్రమణలో కాదు అవిధేయత అంటే. అవిధేయత అంటే అవే అయితే తెలంగాణ అధికారపార్టీలో అది కోకొల్లలుగా ఉన్నది. పార్టీపై యాజమాన్య హక్కున్నదని చెప్పుకోవడం దగ్గర నుంచి, ఈటల ఇటీవలి అన్యాపదేశ ఆత్మాభిమాన వ్యాఖ్యల దాకా అవిధేయతే. పార్టీని తన చెప్పుచేతుల్లో ఉంచుకోవాలని, వారసత్వాన్ని కూడా తానే నిర్ణయించాలని అనుకునే ఏ నాయకుడైనా ఇటువంటి అవిధేయతను సహించకపోవడం సహజమే. మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ చేస్తానని చెప్పి, ఈటలను జాబితానుంచి తొలగిస్తే సరిపోయేది. అవిధేయతకు ఒక హెచ్చరికగా మిగిలేది. కెసిఆర్ కాక మరెవరైనా అయిఉంటే అటువంటి సాత్విక పద్ధతులు అనుసరించేవారు. కానీ, అంతటితో కెసిఆర్‌కు తృప్తి కలగదు. అసమ్మతిని ప్రకటించినవారిని, అణగి ఉండకుండా తమ పనితీరుతో ప్రాభవాన్నీ, జనాకర్షణనీ పెంచుకునేవారినీ కూడా, తగిన సమయంలో, భవిష్యత్ రాజకీయ జీవితం ఉండకుండా అప్రదిష్ఠ పాలుచేసి అవమానకరంగా శిక్షించడం ఆయన పద్ధతి. పోనీ, అట్లా చేయడం రాజకీయంగా సరైనదే అనుకున్నా, కాస్త జాగ్రత్తగా చేయాలి కదా, వేసే నిందలను నమ్మడమో, తీవ్రమైనవని భావించడమో జనం చేయాలి కదా? ఈటల విషయంలో ఆయన ఆశించినదానికి భిన్నంగా జరిగింది, కక్షపూరితంగా శిక్ష విధిస్తున్నారన్న అభిప్రాయం కలిగింది. దొడ్డిదారి, రాజమార్గం అంటూ హైకోర్టు చెప్పింది కేవలం భూముల సర్వేకు మాత్రమే కాకుండా, మొత్తం పాలక నేత వ్యవహార సరళికి కూడా అన్వయించుకోవచ్చు. ఆదరాబాదరా నివేదికను కోర్టు నిలిపివేసింది కాబట్టి, ఈటల రాజేందర్‌పై కెసిఆర్ తలపెట్టిన అంచెలంచెల చర్యలు వేగంలో మందగించవచ్చు. ఒక పక్కన హైకోర్టు అక్షింతలు వేస్తుండగా, దేవాదాయ భూముల సర్వే కూడా మరోపక్క అదే హడావుడిగా జరుగుతూనే ఉన్నది. కానీ, పనిలోపనిగా, అధికారపార్టీలో, మంత్రివర్గంలో ఉన్న అనేకమంది భూభాగోతాలు చర్చలోకి వస్తున్నాయి. అధినేతకు అదేమంత ఆనందకరమైనది కాదు. భూ అంశాల మీదనే దృష్టి కొనసాగిస్తారా, లేక, క్రమశిక్షణారాహిత్యం మీద విధేయ నేతల నుంచి డిమాండ్లు రాబట్టి పార్టీ నుంచి బహిష్కరణ, ఆపైన అనర్హత అన్న వరుసను అనుసరిస్తారా చూడవలసి ఉన్నది. ఈ క్రమం ఎంత ఎక్కువ కాలం నడిస్తే, ఈటలకు అంత ఎక్కువ సానుభూతి సమకూరే అవకాశం ఉన్నది. సమకూరే సానుభూతిని ఆయన ఏం చేసుకుంటాడు అన్నది మరో ప్రశ్న, కీలకమయిన ప్రశ్న కూడా! తెలంగాణ సమాజం, ముఖ్యంగా ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంతో కలసి నడిచి, దాని ఉద్వేగాలను, కీలక ఘట్టాలను మనసుకు పట్టించుకున్న ఉద్యమసమాజం, ఈటల రాజేందర్‌ను గౌరవంతో పరిగణిస్తుంది. ఉద్యమంలో ఆయన క్రియాశీలత, ఉద్యమపార్టీలో సుదీర్ఘకాలం భాగస్వామిగా ఉండడం, హుందా అయిన వ్యక్తిత్వం, మృదువైన మాట తీరు మొదలైనవి అందుకు కారణాలు కావచ్చును. అటువంటి స్వభావాలు ఉన్న వారు ఇప్పటికీ టిఆర్ఎస్‌లో అనేకులు ఉన్నారు. వారందరి మీదా ప్రజలకు ఒక ప్రత్యేక గౌరవం ఉంటుంది. గత ఏడు సంవత్సరాల తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర పరిపాలనలో తెలంగాణ ముఖ్యమంత్రి తీసుకున్న ప్రతి ఒక్క నిర్ణయాన్ని, ఆయన వ్యవహారసరళిలోని ప్రతి ఒక్క అంశాన్ని రాజేందర్ కానీ, ఆయన వంటి ఇతరులు కానీ నూటికి నూరుపాళ్లు సమర్థించారని భావించలేము. సంక్షేమతత్వాన్ని, అభివృద్ధి ప్రాజెక్టులను హర్షించి ఉండవచ్చు, అప్రజాస్వామికతను, హక్కుల ఉల్లంఘనలను అయిష్టంగానే భరించి ఉండవచ్చు. ఆ నాయకులు తమ భిన్నాభిప్రాయాన్ని కానీ, అసమ్మతిని కానీ ప్రకటించి ఉంటే బాగుండేదని తెలంగాణ ప్రజలు కోరుకున్న సందర్భాలున్నాయి. ఎందువల్లనో, తమ అభిప్రాయాలను, ఈటల ఇప్పుడు ప్రస్తావిస్తున్న అవమానాలను వారు దిగమింగారు. ముఖ్యమంత్రిని, పరిపాలనను సరిదిద్దే మిత్రసమ్మిత వాక్యాలు కూడా వారు పలకలేకపోయారు. ఇప్పుడు, తనను ఇంతగా అవమాన పరుస్తున్న సందర్భంలో మాట్లాడుతున్న మాటలను ఈటల మునుపే మాట్లాడి ఉండవలసిందని కొందరు భావిస్తున్నారు. అలాగని, ఈటల అసలే మాట్లాడకుండా పోలేదు, తన పదవిలో తనకు ఊపిరాడకపోవడాన్ని ఏదో రూపంలో వ్యక్తం చేసే ప్రయత్నం చేశారు. తన భిన్నాభిప్రాయానికి ఒక ఆచరణ రూపం ఇవ్వడంలో, పరిస్థితులను అంచనా వేయడంలో ఆయనకు సమస్యలు ఎదురయ్యాయి. అనువైన సందర్భాన్ని తనంతట తాను ఎంచుకునే అవసరం లేకుండా ఇప్పుడు అధినేతే అందుకు ఆస్కారం కలిగించారు. ఇప్పుడు సంచలనంగా ఉన్న సంగతి రేపు చప్పపడిపోవచ్చు. నిప్పు కాపాడుకునే నేర్పు ఉండాలి. మార్గాన్ని నిర్దేశించుకోవాలి. మంచిని సమర్థించి, చెడును మాత్రమే వేలెత్తి చూపాలి. వ్యక్తిని గౌరవిస్తూనే విధానాలను వ్యతిరేకించాలి. కెసిఆర్ వంటి చాణక్యుడు తన సమస్త బలగాలనీ ప్రయోగిస్తే కూడా, నిబ్బరంగా నిలబడే ఓపిక ఉండాలి. ఈటల తనకు జరిగిన అవమానం గురించి మాట్లాడితే, ఆయన ప్రాసంగికత పరిమితమే అవుతుంది. తెలంగాణ సమాజం అనుభవిస్తున్న అప్రజాస్వామికతతో తన వ్యక్తిగత అనుభవాన్ని జోడించగలగాలి. తన సమస్యలతో మొదలుపెట్టినా, ప్రజాసమస్యలకు విస్తరించాలి. కెసిఆర్‌ను నూటికి నూరుపాళ్లు గౌరవించేవారు కూడా, ప్రత్యామ్నాయం లేకుండా ఆయన ఒక్కడే నిరంకుశుడిగా ఉండడాన్ని కోరుకోరు. చతికిల పడిన కాంగ్రెస్ కోలుకోవడం కష్టమే. భారతీయ జనతాపార్టీకి దాని పరిమితులు, ప్రతికూలతలు దానికి ఉన్నాయి. మరో ప్రాంతీయపార్టీ అవతరించడమే తెలంగాణకు సహజమైన పరిణామం. అది ఉద్యమపార్టీ కడుపునుంచే రావాలి. అటువంటి పరిణామమేదో జరగబోతోందని మరో సీనియర్ మంత్రిని మరో రకంగా శిక్షించినప్పుడు అనిపించింది. కానీ, అప్పుడు ఆ సంచలనం సర్దుకుంది. ఇప్పుడు ఈటల సందర్భంలో మళ్లీ ఊహలకు ఆస్కారం ఏర్పడుతోంది. కానీ, ఈటల ఆ సాహసం చేయగలరాబీ చేసినా దాన్ని నిలబెట్టడానికి జరగవలసిన క్లిష్టతర ప్రయాణం చేయగలరా?

# కాళీమాత అవతారమెత్తిన బెంగాల్ టైగర్ దీదీ !

దేశంలో ఈమధ్య జరిగిన ఐదురాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో పశ్చిమ బెంగాల్ గురించి ప్రస్తావించకుంటే తప్పిదమే అవుతుంది. దేశచరిత్రలో ఈమధ్యకాలంలో ఇంత హోరాహోరీగా ఎన్నికలపోరు ఏ రాష్ట్రంలో కొనసాగలేదనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. 1955 జనవరి 5న దిగువ మధ్యతరగతి కుటుంబానికి చెందిన ప్రోమీలేశ్వర్ బెనర్జీ మరియు గాయత్రి బెనర్జీలకు పుట్టిన ముద్దులసంతానం మమతా బెనర్జీ ? విద్యార్థిస్థాయి నుండే నాయకత్వం వహిస్తూ,ప్రజలకోసం వారి సంక్షేమంకోసం అభివృద్ధి కోసం పెళ్లి కూడా చేసుకోకుండా పాటుపడుతూ,అంచలంచలుగా ఎదుగుతూ ప్రస్తుతం దేశంలో ఫైర్ బ్రాండ్ లేడీగా పేరుగాంచిన ఏకైక మహిళని చెప్పవచ్చు. మొదటి మహిళా ముఖ్యమంత్రిగా ఒక దశాబ్దకాలం పాటు పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సేవలు అందించి,మరల ఎన్ని కుట్రలు,కుతంత్రాలు చేసిన,ఎన్నోరకాల ఇబ్బందికర పరిస్థితులను తలపెట్టిన ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి పీఠం అధిరోహించింది అంటే అది ఆమెకే చెల్లిందని చెప్పవచ్చు.పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో మొత్తం 294 శాసనసభ స్థానాలలో తొలిసారిగా 2011లో తమపార్టీ నుండి 184 స్థానాలు కైవసం చేసుకొని జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొంది ముఖ్యమంత్రి పీటం అధిరోహించారు.మరల 2016లో రెండవసారి 211 శాసనసభ స్థానాలను కైవసం చేసుకుని బలమైన నాయకురాలిగా అవతారమెత్తారు.ప్రస్తుతం 2021లో ముచ్చటగా మూడోసారి 213 సీట్లను పొంది ఆమె పోరాటపటిమను జాతీయస్థాయిలో నిరూపించుకొని ముఖ్యమంత్రి బాధ్యతలు తీసుకొని దేశంలో ఒకమహిళ ఆశాజ్యోతిగా నిలిచిందని చెప్పవచ్చు.ఈపదవి ఇప్పుడు అనుకున్నంత సులభంగా రాలేదు.2019లో లోకసభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా నరేంద్రమోడీ ప్రభంజనం కొనసాగుతున్న సమయంలో, పశ్చిమ బెంగాల్ లో 42లోకసభ స్థానాలకుగాను కేవలం 22సీట్లకే పరిమితం అయింది.ఓట్లశాతం కూడా 43.3 శాతానికి పడిపోవడం జరిగింది. అదే సమయంలో భారతీయ జనతాపార్టీ 18సీట్లను కైవసం చేసుకొని 40శాతానికిపైగా ఓట్లు సాధించి,రెట్టింపు ఉత్సాహంతో 2021లో అధికారం చేపట్టడానికి అహర్నిశలు చెమటోడ్చి,అన్నిరకాల అస్త్రాలను దేశంలోని భారతీయ జనతాపార్టీలో గల అగ్రనేతలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,అమిత్ షా,జాతీయ అధ్యక్షుడు జేపీనడ్డా,ఎన్నికల వ్యూహకర్తలు,సోషల్ మీడియా వింగ్,యోగి ఆదిత్యనాథ్, పీయూష్ గోయల్ ఇలా ఎందరో మరెందరో ఎన్నికల ప్రచారం ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది.ఇక్కడ ఆశ్చర్యకర విషయం ఏమిటంటే భారతీయ జనతాపార్టీ తృణమూల్ కాంగ్రెస్ పార్టీనుండి దాదాపు 40కి పైగా ఎమ్మెల్యేలను మరియు ఎంపీలను ఆకర్షించడం జరిగింది.దీనితోపాటు



నరేంద్రమోడీ ఇప్పటివరకు ఏ రాష్ట్రంలోనూ లేనట్టుగా 20 బహిరంగ సభల్లో,అమిత్ షా 50 బహిరంగ సభల్లో,జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా 40కి పైగా బహిరంగ సభల్లో పాల్గొన్నారు అంటే విజయం కోసం ఎంత తపించారో తెలియకనే తెలుస్తోంది.ఇంకా ఎలక్షన్ సమయంలో కేంద్రం ఒకింత భయాందోళనకు కార్యక్రమాలకు అనగా మమతాబెనర్జీ అల్లుడు అభిషేక్ బెనర్జీ,తృణమూల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మదన్ మిత్ర తదితరులపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఐటీ,ఈడి దాడులకు పూనుకున్న వాటిని సైతం దీదీ తమకు అనుకూలంగా మలుచుకోవడం ఆమెకే చెల్లింది అని చెప్పవచ్చు.భారతీయ జనతా పార్టీ ప్రచారంలో భాగంగా హిందువుల ఓట్లను సమీకరించు కోవడానికి జైశ్రీరామ్ – జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తే,మమతా బెనర్జీ సైతం బెంగాలీల ఇష్టదైవం అయినటువంటి జై కాళీమాత అనే నినాదంతో,బెంగాల్ కి బేటి కావాలా ?బయటివారు కావాలా? అంటూ సెంటిమెంటును రగిలించారని చెప్పవచ్చు.ఒకేఒక మహిళగా వీల్ చైర్ కు పరిమితమవుతూ,కష్టాలను అధిగమిస్తూ ప్రతి నియోజకవర్గ స్థాయిలో ప్రచారాల్లో పాల్గొంటూ విజయందిశకు పయనించింది అని చెప్పవచ్చు.కానీ ఇక్కడ జరిగిన ఆసక్తికర విషయం ఏమిటంటే ప్రతిపక్షాల చాలెంజ్ స్వీకరించి నందిగ్రామ్ నియోజకవర్గం నుండి పోటీ చేసి 1736 స్వల్ప ఓట్ల తేడాతో భారతీయ జనతాపార్టీ అభ్యర్థి సువేంద్ చేతిలో పరాజయం చెందినప్పటికీ ముచ్చటగా మూడవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 164 ప్రకారం మరో ఆరునెలలోపే శాసనసభ సభ్యురాలిగా గెలవవలసి ఉంటుంది. బెంగాల్ ప్రజలు మమతా బెనర్జీనీ ముద్దుగా దీదీ అని పిలుస్తుంటారు.దీదీ అంటే పెద్దక్కని అర్థం.ఒక్కసారి ఆమె రాజకీయ నేపథ్యం పరిశీలించినట్లయితే ... విద్యార్థి స్థాయినుండే రాజకీయాలపై కలిగిన మక్కువతో విద్యార్థి సంఘాలకు నాయకత్వం వహిస్తూ.. జాగమయాదేవి కాలేజీలో ఆనర్స్ డిగ్రీ,కలకత్తా విశ్వవిద్యాలయంలో ఎంఏ ఇస్లామిక్ చరిత్ర,శ్రీశిక్షయతన్ కాలేజీ నుంచి ఉపాధ్యాయ విద్య,జోగేష్ చంద్ర కళాశాల నుంచి న్యాయశాస్త్రంలో డిగ్రీ పొందారు. 1975లో కాంగ్రెస్ పార్టీలోచేరి,1984లో జాదవ్పూర్ లోకసభ స్థానంలో పోటీచేసి సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు సోమనాథ్ చటర్జీపై విజయంతో సంచలనం సృష్టించారు1989లో ఓడిపోయిన,1991లో మధ్యంతర ఎన్నికల్లో గెలిచి పీవీ నరసింహారావు క్యాబినెట్లో మానవ వనరులు,యువజన,క్రీడాశాఖ సహాయమంత్రిగా సేవలందించారు. 1996లో కాంగ్రెస్ పార్టీ తరఫున పార్లమెంట్ అభ్యర్థిగా గెలుపొంది,రాష్ట్ర కాంగ్రెస్ లో విభేదాలు రావడంతో 1997లో ముకుల్ రాయితో కలిసి తృణమూల్ కాంగ్రెస్ పార్టీ స్థాపించారు. 1996 లోనే తనపై ప్రాణాంతకమైన దాడిని సైతం గుండె నిబ్బరంతో ఎదుర్కొని ధీరవనితగా పేరుగాంచారు. 1998లో మహిళా బిల్లుకు వ్యతిరేకంగా లోకసభలో వెల్ లోకి వెళ్లి ఆందోళన చేస్తున్న సమాజ్వాది పార్టీ ఎంపీ దుర్గాప్రసాద్ కాలర్ పట్టి వెనక్కి లాగేయడం సంచలనం సృష్టించిందని చెప్పవచ్చు. 1999,2004,2009 సాధారణ ఎన్నికల్లో ఎంపీగా గెలిచి సేవలందించారు. 2000లో ఎన్డీఏ ప్రభుత్వంలో రైల్వే శాఖకు తొలి మహిళా మంత్రిగా బాధ్యతలు చేపట్టారు2004లో యూపీఏ ప్రభుత్వంలో బొగ్గు,గనుల శాఖ మంత్రిగా సేవలందించి,2005 నుంచి బెంగాల్ లో ప్రభుత్వ భూసేకరణకు వ్యతిరేకంగా రైతుల తరపున ఉద్యమం,అలాగే సింగూరు,నందిగ్రామ్ పోరాటాలను ముందుండి నడిపించారు.

కాపు 34 ఏళ్ల వామపక్షకూటమి అధికారాన్ని బద్దలుకొట్టి 2011లో బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి,ఆ తర్వాత లోకసభకు రాజీనామా చేసి మొదటి మహిళా ముఖ్యమంత్రిగా ప్రసిద్ధికెక్కారు.ఇక అప్పటినుండి ఇప్పటివరకు ఎవరెన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా ఆమె విజయాన్ని అడ్డుకోలేక పోయారు అంటే అది ఆమెకే చెల్లిందని చెప్పవచ్చు. దేశమంతా పెద్దక్కగా పిలుచుకునే మమతాబెనర్జీ విజయం వెనకాల ఆమె ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,విద్యార్థులకు ఇచ్చిన ఉపకార వేతనాలు,పేద మధ్యతరగతి ప్రజలకు అందించిన నగదు బదిలీ పథకం,వితంతు పెన్షన్ నేరుగా వారి ఖాతాలో జమ చేయడం,మైనారిటీ మరియు మహిళల ఓట్లు ఆమెకు దక్కడం విజయానికి చేరువ చేసిందని చెప్పవచ్చు.మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడానికి 8 దశల పోలింగ్ జరిపి,మధ్యలో కొన్ని అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన వేటినీ లెక్కచేయకుండా తన లక్ష్యసాధనలో భాగంగా ప్రతివిషయాన్ని తనకు అనుకూలంగా మార్చుకుంటూ విజయంవైపు పయనించారని చెప్పవచ్చు,ప్రస్తుతం కేవలం పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోనే కాకుండా దేశంలో సైతం కేంద్ర రాజకీయాలు నడిపే సత్తా కలిగిన వ్యక్తిగా పేరుగాంచారు.అలంకరణలో సైతం సాధారణ మహిళగా కనిపిస్తూ,మెదడు నిండా ప్రజాభివృద్ధి ఆలోచనలు,మాటల నిండా ఆదర్శ నిప్పుకణికలు ధరించి,చేతల్లో నిరూపిస్తున్న బెంగాలి దుర్గామాతగా పేరుగాంచారు.ఏది ఏమైనప్పటికీ చరిత్రలోనే తనకంటూ ఒక మైలు రాయిని ఏర్పరచుకున్నారు అని చెప్పవచ్చు.రాబోయే కాలంలో దేశానికి నాయకత్వం వహించిన ఆశ్చర్యపోనక్కరలేదు.ప్రజల క్షేమం,సంక్షేమం,అభివృద్ధికి పాటుపడుతూ,ప్రజల మన్ననలు పొందాలని ఆశిద్దాం.

**డా.పోలం సైదులు ముదిరాజ్,**
**9441930361.**

# కొడుకును ముఖ్యమంత్రిని చేయడానికి ఈటలపై కుట్ర

**బహుజనులే కేసీఆర్ కి టార్గెట్...**
**దొరలకో న్యాయం.. బడుగులకో న్యాయమా..**
**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు**



కరీంనగర్ జిల్లా:మే 06, ప్రజాపాలన ప్రతినిధి: (హుజురాబాద్ / క్యాంపు కార్యాలయం) రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు, బీసీల ఆరాధ్యదైవం బలహీన వర్గాల నాయకుడు ఈటల రాజేందర్ ను కేసీఆర్ కావాలని కుట్రపూరితంగా మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయడాన్ని చాలా దుర్మార్గపు చర్యగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు మండిపడ్డారు. మొదటినుంచి తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పని చేసిన నాయకులనే టార్గెట్ చేస్తూ.. గతంలో అలె నరేంద్ర, రవీంద్ర నాయక్, విజయశాంతి, రవీందర్ నాయక్ డిప్యూటీ సీఎంగా పనిచేసిన తాటికొండ రాజయ్య లను, ఇప్పుడు ఈటల రాజేందర్ ను, ఇలా బహుజన నాయకులనే టార్గెట్ చేస్తూ వారిని పార్టీ కి దూరం పెట్టడం జరిగింది. మునిసిపల్ ఎన్నికలు ముగిసిన అనంతరమే ఆరోగ్య శాఖ మంత్రి ఈటెల రాజేందర్ పైన కేసీఆర్ కావాలనే కక్షపూరితమైన ఆరోపణలు చేస్తూ, భూ ఆక్రమణలకు పాల్పడ్డారని తన అధికార బలంతో,తనకు అనుకూలంగా ఒకే రోజులో నివేదిక తయారుచేయించి, ఈటల ను బర్తరఫ్ చేసినట్లు ప్రకటించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర మంత్రి వర్గంలో అనేక మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు అనేక భూ ఆక్రమణ, భూకబ్జాలు అవినీతి ఆరోపణలు ఎన్నో వచ్చినప్పటికీ ఎవరి మీద కూడా ఇలాంటి చర్యలకు పాల్పడకుండా కేవలం బహుజన నాయకుడిగా రాష్ట్ర ప్రజల్లో ఈటల రాజేందర్ కు ఆదరణ ను చూసి ఓర్వలేక, పక్కకు పెట్టారని అన్నారు. త్వరలో కేటీఆర్ ను సిఎం చేయాలని తలంపుతో ఉన్న కేసీఆర్ ఈటల రాజేందర్ ఎక్కడ అడ్డు వస్తాడో అని, తన స్వార్థపూరితమైన ఆలోచనలతో మచ్చ లేని ,నిజాయితీపరుడైన ,బలహీన వర్గాల గొంతుక అయినా ఈటల రాజేందర్ ను బలిపశువు చేశారని ఆరోపించారు. ఈటెల రాజేందర్ పై చేసిన అభియోగాలు తప్పు అని చెప్తూ వెంటనే క్షమాపణ చెప్పాలని రాజు డిమాండ్ చేశారు. లేని యెడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జనాభాలో 90% శాతం ఉన్న ఏస్సీ ,ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజల ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు.

## భూగర్భ డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి



ఐడీఏబొల్లారం, మే 06, ప్రజాపాలన ప్రతినిధి:బొల్లారం మున్సిపల్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు,22వ వార్డు ల్లో భూగర్భ డ్రైనేజి పనులను శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించిన చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 11వ వార్డు,22వ వార్డు ల్లో భూగర్భ డ్రైనేజి పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని, మురికి కాలువల సమస్యతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడుతున్నామన్నారు. ఈ పనులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజేంద్ర కుమార్,కౌన్సిలర్ లు శ్రీకాంత్ యాదవ్, ప్రమీల, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ప్రశాంత్ పాల్గొన్నారు.

## మండలంలో 57 మందికి కరోనా పాజిటివ్

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని వేములకొండ,వర్కట్ పెల్లి,వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో గురువారం 194 మందికి కరోనా ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా అందులో 57 మందికి పాజిటివ్ నిర్ధారణ అయిందని,వారికి కరోనా పట్ల తీసుకోవాలిసిన జాగ్రత్తలు తెలిపి,వారిని హోమ్ క్వారెంటైన్ చేశామని డాక్టర్ సుమన్ కళ్యాణ్ తెలిపారు.

## ముద్దసాని జన్మదిన వేడుకలు



వలిగొండ ప్రజాపాలన మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నర్సింహ స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి జన్మదినం సందర్భముగా గ్రామంలో అభిమానులు కేకు కత్తిరించి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి గ్రామంలోని వృద్ధులకు సుమారుగా 80 మందికి చేతి కర్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు భీమనబోయిన భిక్షపతి,ఉపసర్పంచ్ భీమనబోయిన నర్సింహ,పిఏసిఎస్ వైస్ చైర్మన్ జడిగె భిక్షపతి నాయకులు మొగిలిపాక రమేష్,విష్ణుచారి,రవీందర్,సత్యరాములు,నవీన్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



జగిత్యాల, మే 06 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని విద్యానగర్ రామాలయంలో సీసీ కెమెరాలను స్థానిక ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూసమాజంలో నేరాల నియంత్రణకు నేరస్తులను గుర్తించేందుకు కేసులు ఛేధించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సైతం ప్రజలు వ్యాపారస్తుల సహకారంతో ప్రధాన ప్రాంతాల్లో అత్యాధునిక కెమెరాలు ఏర్పాటు చేస్తోందని జిల్లా కేంద్రంలో సైతం అతి త్వరలో 100 కెమెరాలు ప్రధాన రహదారి వెంట అమరుస్తామన్నారు. రామాలయం అభివృద్ధికి ముందుకొస్తున్న దాతలకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టు సతీష్ భోగ ప్రవీణ్ రామాలయం చైర్మన్ కాశెట్టి తిరుపతి కౌన్సిలర్లు నారాయణ రెడ్డి లత జగన్ పిట్ట ధర్మరాజు కుసరి అనిల్ బోయినపల్లి శరత్ అశోక్ రావు ఆలయ డైరెక్టర్లు పట్టణ సిఐ జయేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి జన్మదిన వేడుకలు

బాలపూర్:(ప్రతినిధి) ప్రజాపాలన : రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి జన్మదిన పురస్కరించుకొని కార్యకర్తలందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ లో కార్పొరేటర్ దోమలపల్లి ధనలక్ష్మి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రగతి హిల్స్ పార్క్ లో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేటర్స్ కలిసి సబితమ్మ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, నిరుపేదలకు పండ్లు పలహారాలు పంచిపెట్టారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ... కరోనా మహమ్మారి విలయతాండవం చేస్తుంది. ప్రజలందరు మాస్కులు, భౌతిక దూరాలు పాటించాలని జాగ్రత్తలు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ సిద్ధాల బీరప్ప, ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ వీరరాఘు రెడ్డి , రాచల్ల ప్రవీణ్ కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## రంగ రంగ వైభవంగా జీవధ్వజ ప్రతిష్ఠా మహోత్సవం





పాలేరు మే 6( ప్రజాపాలన ప్రతినిధి) :ఖమ్మం జిల్లా:- నేలకొండపల్లి మండలంలోని పైనంపల్లి గ్రామంలో గురువారం శ్రీలక్ష్మి గణపతి, భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో నవగ్రహ, ద్వారపాలిక, సుబ్రహ్మణ్య పరివార శీతల(బొడ్డురాయి), జీవధ్వజ ప్రతిష్ఠా మహోత్స కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు. కోదాడ పట్టణం కు చెందిన వావిలాల లక్ష్మీనారాయణ శర్మ, తుంగతుర్తి కోటేశ్వరరావు శర్మల ఆధ్వర్యంలో వేదపండితుల సమక్షంలో ప్రతిష్టా మహోత్సవం ను జరిపారు. గత మూడు రోజుల నుంచి గ్రామంలో జాతర ను తలపించే విధంగా కార్యక్రమాలు జరిపారు. ప్రతిష్ఠా కార్యక్రమం కు గ్రామం అంతా బంధువులు, స్నేహితులతో నిండిపోయింది. దేవాలయం ను నూతనంగా నిర్మించేందుకు తీవ్రంగా కృషి చేసి ఇటీవల మృతి చెందిన పంచాయతీరాజ్ అభియాన్ చైర్మన్ నాగుబండి సత్యనారాయణ ను పలువురు గుర్తు చేసుకున్నారు. త్వరలోనే దేవాలయం కు సమీపంలో నాగుబండి సత్యనారాయణ కాంస్య విగ్రహంను ఏర్పాటు చేయనున్నారు. సత్యనారాయణ ను పలువురు గుర్తు చేసుకున్నారు. త్వరలోనే దేవాలయం కు సమీపంలో సత్యనారాయణ కాంస్య విగ్రహంను ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్, సోసైటీ చైర్మన్ నాగుబండి శ్రీనివాసరావు, సర్పంచ్ కొంద్రు విజయలక్ష్మి, ఎంపీటీసీ ఉసిరికాయల లక్ష్మయ్య, దేవాలయం నిర్మాణ కమిటి పెద్దలు గడ్డం సత్యం, నల్లాని మల్లిఖార్జున్ రావు, మారగాని లక్ష్మినారాయణ, ఉసిరికాయల శ్రీనివాసరావు, బీమాల శ్రీనివాసరావు, తాళ్లూరి సత్యనారాయణ, వేనేపల్లి నాగేశ్వరరావు పైనంపల్లి దేవాలయం లో ద్వజస్థంభం వద్ద భక్తులు.తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి పథకం పేదలకు వరం లాంటిది:ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి




మేడిపల్లి, మే6 (ప్రజాపాలన ప్రతినిధి) : పేద ప్రజలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం వరం లాంటిదని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మరియు ఎమ్మార్వో గౌతమ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ కరోనా విపత్తులో కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ పేద, బడుగువర్గాలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు మంజూరు చేయడం గర్వకారణమని తెలిపారు. కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ ఇంత విపత్కర మైన సమయంలో కూడా పేదలను ఆదుకునే ఏకైక దేవుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు బన్నాల ప్రవీణ్ ముదిర్జాజ్, ఆర్ ఐ షహీన్, కార్పొరేటర్లు జెర్రిపోతుల ప్రభుదాస్ , బొంతు శ్రీదేవి, పన్నాల దేవేందర్ రెడ్డి టీఆర్ఎస్ నాయకులు గడ్డం రవి కుమార్, గరిక సుధాకర్, కృష్ణారెడ్డి, శ్రావణ్ రెడ్డి తదితరుల్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటింటి సర్వే





పరిగి, 6 మే ప్రజాపాలన ప్రతినిధి : పరిగి నియోజక వర్గం, దోమ మండల పరిధిలోని దాదాపూర్ గ్రామంలో, గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కోవిడ్ ఉన్న నేపథ్యంలో ఇంటింటి సర్వే నిర్వహిచడం జరిగింది అన్ని సర్పంచ్ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి రవీంద్ర రెడ్డి పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోవిడ్ కు సంబందిచిన టెస్టులు సుమారు శుక్రవారం రోజు 220 కుంటుంబాలు సర్వే చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కృష్ణ, ఉప సర్పంచ్ గఫర్, పంచాయతీ కార్యదర్శి రవీంద్రరెడ్డి , గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశ వర్కర్ మాధవి పాల్గొన్నారు.



## చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ను పూర్తి చేస్తాం:కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్రావు

మేడిపల్లి, మే6 (ప్రజాపాలన ప్రతినిధి) : రామంతాపూర్ చిన్న చెరువు సుందరీకరణలో భాగంగా త్వరలో చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ పూర్తిగా వేయించి పెన్సింగ్ చేయిస్తామని స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు తెలిపారు. ఈమేరకు కార్పొరేటర్ మున్సిపల్ పారిశుధ్య సిబ్బందిని పిలిపించి చెరువు చుట్టూ ఉన్న వాకింగ్ ట్రాక్ ను శుభ్రం చేయించారు. ప్రతిరోజు వాకింగ్ ట్రాక్ ను శుభ్ర పరిచి చెరువులో ఏలాంటి చెత్త, చెదారం వేయకుండా చూడాలని కార్పొరేటర్ జవాన్ మహేష్ కు ఎస్ఎఫ్ఐ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు డివిజన్ అధ్యక్షులు బండారి వెంకటరావు, ప్రధాన కార్యదర్శి సంకూరీ కుమారస్వామి, గంగపుత్ర సంఘం ప్రతినిధి కాపర్తి మోహనకృష్ణ, గంగమ్మ టెంపుల్ అధ్యక్షుడు పూస సత్తయ్య, రేవు నరసింహ, సంతోష్ గుప్తా, తాళ్ల బాల కృష్ణ, శైలేందర్, నిశాంత్ పాల్గొన్నారు.

## కందాల జితేందర్ రెడ్డి కి ఘనంగా నివాళి



పాలేరు మే 5 ప్రజాపాలన ప్రతినిధి :పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి గారి సోదరుడు శ్రీ కందాళ జితేందర్ రెడ్డి గారు అకాల మరణానికి వారు ఆత్మకు శాంతిచేకూరాలని వారి శ్రద్ధాంజలినేలకొండపల్లి గ్రామం లో అతని ఫోటో పూలమాలలు వేసి శ్రద్ధాంజలి కట్టించారుఈ కార్యక్రమానికి నెలకొండపల్లి టౌన్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరావు.వార్డు సభ్యులు గొలుసు రవిగడ్డం లక్ష్మయ్య కైలాస్ వెంకటేశ్వర్లు కొండ కనక ప్రసాదు ప్రసాద్ఎం పీ టీ సీ శీలం వెంకటలక్ష్మి కో ఆప్షన్ ఎండి వాజిద్ పగిడి కత్తుల రాంబాబు బాజా నాగేశ్వరావువారి కుటుంబలు వారి ప్రగాఢ సానుభూతి ఇ తెలిపినారు .మాదాసు ఆదాం టిఆర్ఎస్ పార్టీ నేలకొండపల్లి మండల యూత్ కార్యదర్శి

## దీనబందు కాలనిలో సోడియం హైపోక్లోరైట్ ద్రావణం పిచికారీ



కూకట్ పల్లి :(ప్రజాపాలన ) కరోనా మహమ్మారి ఉధృతం అవుతున్న నేపథ్యంలో కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని దీనబందు కాలనీ అధ్యక్షుడు మహేందర్ నాయక్ తన కాలనీలోని అన్ని రోడ్లలో సోడియం హైపోక్లోరైట్ ద్రావణాన్ని ఎంటమాలజీ సిబ్బందిచే పిచికారి చేయిపించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు మహేందర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కరోన వైరస్ తీవ్రత విపరీతంగా పెరిగిపోతోందని, ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని, అత్యవస పరిస్తితులలోనే బయటకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం కృష్ణ, ఆవుల రాజు, నగన్న, సుహాస్ తదితరులు పాల్గొన్నారు.

## పలు జిల్లాలో దూప దీప రక్షకులు కరోనతో మృతి

**శుభకార్యాలు జరుపుకోవద్దు - జగన్ పంతులు**



జగిత్యాల, మే 06 (ప్రజాపాలన ప్రతినిధి): కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని దూప దీప రక్షకులు కరోన బారినపడి 11 రోజుల్లో ఇరవై మంది బ్రాహ్మణులు మృతి చెందారు. ఈ సందర్భంగా జగన్ పంతులు మాట్లాడుతు ఇలాంటి పరిస్థితుల్లో పెళ్లిళ్లు, గృహప్రవేశాలు, కడపలు, ముగ్గులు, వర పూజలు, పూలు పండ్లు, పెట్టమని బ్రాహ్మణులకు ఫోన్ చేసి బాధ పెట్టడం సరికాదు. శ్రావణ మాసంలో దివ్యమైన ముహుర్తాలు ఉన్నాయి. అప్పుడు పెళ్లిళ్లు పేరంటాలు జరుపోకోవచ్చు. ఈ పరిస్థితుల్లో మీరు బాధపడకండి మమ్మల్ని బాధ పెట్టకండి. మూడపెల్లి, అనంత పెల్లి, నరసింగాపురం, ఆ శిరిడి పల్లి, గొల్లపల్లె, తిమ్మాపురం ప్రజలు అందరూ అర్థం చేసుకోగలరు.

# ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా కరోన టెస్టు, వైద్యం అందించాలి

లక్షెటిపేట, మే 06, ప్రజాపాలన ప్రతినిధి:ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా కరోన టెస్టు , వైద్యం అందించాలని ప్రజాసంఘాల నాయకుల డిమాండ్ చేశారు. లక్షెట్టిపేట మండల కేంద్రంలో గురువారం రోజున ప్రజా సంఘాల ఆధ్వర్యంలోస్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఫ్లాకార్డులతో నిరసన తెలిపారు. అనంతరం ఆసుపత్రి సూపర్ డెంట్ డాక్టర్ కుమార్ స్వామి కి పలుడిమాడ్ల తొ కూడిన డెలివరీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. దేశంలోనే కరోన మహమ్మారి సెకండ్ వేవ్ అనేది చాలా తీవ్రంగా వ్యాపిస్తుందని ,ఈ సమయంలో ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సౌకర్యాలు, సదుపాయాలు ప్రజలకు అందుబాటులో ఉండే ఈ విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, ఎంపీ, ప్రజాప్రతినిధులు స్పందించి లక్షెట్టిపేట లో ఐసొలేషన్ కేంద్రం ఏర్పాటు చేసి, జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ ఆస్పత్రులలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉచితంగా కరోన కేసులు, కరోనా వైద్యం అందించాలని కోరారు. అదేవిధంగా లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి ప్రతిరోజు నిత్యం కరోన టెస్టుల కోసం 50 నుంచి 60 మంది హాస్పిటల్ కి వస్తుంటే అధికారులు మాత్రం కేవలం 25 టెస్టులు చేస్తామని చెబుతున్నారు.దీంతో టెస్టుల కోసం వచ్చిన వాళ్ళు తిరిగి ఇంటికి వెళు _న్నరని , పేరు నమోదు చేసుకున్న మూడు రోజుల తర్వాత టెస్టులు చేస్తున్నారని పేర్కొన్నారు.

లక్షెట్టి పేట మున్సిపాలిటీ లో దాదాపు 16వేల జనాభా ఉందని ,.ఇక మండలంలో సుమారు 25 వేల జనాభా ఉందని ,ఇంత జనాభా ఉంటే కేవలం ప్రతి రోజు 25 టెస్టులే చేయడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. . రెండు గదులు ఉండి ఎక్కువ మంది కుటుంబ సభ్యులు ఉన్నటువంటి ఇంట్లో ఒకరికి కరోనా వస్తే మిగతా వారికి వచ్చే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి మండలంలో ఒక ఐసొలేషన్ కేంద్రం ఉంటే అందరికీ కరోన రా కుండాఅరికట్టవచ్చుని పేర్కొన్నారు.

ప్రజాసంఘాల డిమాండ్లు

కరోన టెస్టులు సంఖ్యను రోజుకి 100 కి పెంచాలి.



ఐసొలేషన్ కేంద్రం ఏర్పాటు చేయాలి.

గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి.

ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఉచితంగా కరోన టెస్టులు మరియు వైద్యం అందించాలి.

హెచ్ఐవి , ఎయిడ్స్ మీద అవగాహన చేసిన అధికారులు, కరోన మీద ఎందుకు అవగాహన కల్పించట్లేదు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు సామాజిక కార్యకర్త అడ్లూరి హరీష్ సిపిఐ జిల్లా నాయకులు అవునురి వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, కెవిపిఎస్ జిల్లా నాయకులు బైరం లింగన్న , కాంగ్రెస్ నాయకులు ఆయిల్ల విజయ్ కుమార్ , సూరం చంద్ర మౌళి తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు చిరు కానుక



పరిగి మే 06, ప్రజాపాలన ప్రతినిధి:పరిగి నియోజక వర్గం, ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగలలో( రంజాన్ ఈద్–ముబారక్ ) పండగ ఒకటి అన్ని జడ్పీటీసీ నాగి రెడ్డి అన్నారు. పండగ ఈ నెల 14 తేదీన ఉండటం వలన ఈ పండగను పునస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం ముస్లిం సోదరులకు దుస్తులు పంపిణీ చేస్తుందని సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దోమ మండలం కు 250 కిట్లు వొచ్చాయని పేద ముస్లిం కుటుంబాలను ఎంపిక చేసి ఇవ్వాలని రెవిన్యూ అధికారులకు సూచించారు స్థానికంగా ఉన్న ముస్లిం నాయకులు మత పెద్దలు కూడా సహకరించి పేదలకు మాత్రమే అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమం లో కో ఆప్షన్ సభ్యులు ఖాజా పాషా ఉప సర్పంచ్ లు గోపాల్. రఫీ. వార్డ్ సభ్యులు లక్ష్మణ్. మైను.గౌస్. సదర్ ఉమర్ డ్యూపీటీ తహసీల్దార్ రాజేందర్ రెడ్డి ఆర్ఐ రాజేందర్, తెరాస నాయకులు ఆంజనేయులు. ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్



మేడిపల్లి, మే6 (ప్రజాపాలన ప్రతినిధి) పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధి 11వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ మద్ది యుగేందర్ రెడ్డి 5 లక్షల మున్సిపల్ నిధులతో డ్రైనేజ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మద్ది యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ డివిజన్లో చాలా కాలం నుండి డ్రైనేజీ సమస్యలు ఉన్నందున మున్సిపల్ నిధులను మంజూరు చేయించి పనులను ప్రారంభించామని తెలిపారు. డివిజన్లోని మంచినీళ్లు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహ్మేష్, మల్లారెడ్డి గాలయ్య మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# కరోనా బాధితుల గుర్తింపు కై ఇంటింటి సర్వేను ప్రారంభించిన ఎంపీపీ

బెల్లంపల్లి మే 6 ప్రజా పాలన ప్రతినిధి:కరోనా బాధితులను గుర్తించి తక్షణమే వైద్య సహాయం అందించేందుకు ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్ర మాన్ని బెల్లంపల్లి ఎం పి పీ గోమాస శ్రీనివాస్ గురువారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రంలో కరోనా సెకండ్ వేవ్ తీవ్రస్థాయిలో విజృంభించి పాజిటివ్ కేసులు గణనీయంగా నమోదవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ తిరిగి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి కరోనా లక్షణాలు ఉన్న వారిని చికిత్స కోసం ఐసోలేషన్ కి తరలించేందుకు ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా



మండలంలోని బట్వాన్ పల్లి, పెరకపల్లి, మాలగురిజాల గ్రామాల్లో ఇంటింటి ఆరోగ్య సర్వే కార్యక్రమాలను గౌరవ బెల్లంపల్లి ఎమ్మెల్యే శ్రీ దుర్గం చిన్నయ్య సూచనల మేరకు ప్రారంభించడం జరిగిందని ఈ ఇంటింటి సర్వేను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజెపి కార్యదర్శి రఘునందన్ రావును కలిసిన వికారాబాద్ నాయకులు



వికారాబాద్ మే 06, ప్రజాపాలన ప్రతినిధి:ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనడానికి కోస్గి వెళ్తున్న రాష్ట్ర బిజెపి కార్యదర్శి, దుబ్బాక శాసన సభ్యుడు రఘునందన్ రావును వికారాబాద్ బిజెపి నాయకులు మన్నెగూడలో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివ రాజు, సీనియర్ నాయకులు మాధవ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు తూర్పు రాజేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ.. అకాల వర్షాలతో కూరగాయలు, మామిడి పంట పూర్తిగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| టి. సురేష్‌చారి | ఆసిఫాబాద్ | 9000983108 |
| అన్వర్ బాషా | కుత్బుల్లాపూర్ | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| సి.మోహన్ | క్యాతనపల్లి | 9849720940 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| జి.కోటేశ్వరరావు | మధిర రూరల్ | 7793953443 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |


## తిరుమలపురం(పీ.డీ) హెల్త్ క్లస్టర్లో ఇంటింట జ్వర సర్వేచేస్తున్న సిబ్బంది



గొల్లపల్లి, ఏప్రిల్ 06 (ప్రజాపాలన ప్రతినిధి): గొల్లపల్లి మండలంలోని తిరుమలపురం (పీ.డీ)? రంగాదామునిపల్లె లక్ష్మీపురం హెల్త్ క్లస్టర్ గ్రామాల్లో ఇంటింట జ్వర సర్వే ?తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామంలో ఇంటింటా జ్వర ఆరోగ్య సర్వే నిర్వహించి వ్యక్తిగత ఆరోగ్య సమస్యలు రికార్డు నమోదు చేస్తున్నారు. ప్రభుత్వానికి నివేదించేలా రూపకల్పన విధంగా, కరోన నివారణకు అవగాహ ధైర్యం భరోసా కల్పించడం .కరోన బాధిత కుటుంబాల వారిగా ఇంటింటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకోవడం ధైర్యం కల్పిస్తూన్నారు, తగు జాగ్రతలు సూచనలు చేస్తున్నారు. కార్యక్రమంలో సర్పంచులు ఎరవేణి రమేష్ దావు మల్లవ్వ– సతన్న కొసున హన్మంత రెడ్డి ఎంపీటీసీ గోవిందుల లావణ్య–జలపతి కొఅప్షన్ సభ్యుడు మహమ్మద్ అలీ కార్యదర్శులు మల్లికార్జున్ షరీఫ్ రజిత డాక్టర్ సుధాకర్ రెడ్డి ఏఎన్ఎమ్ చిలుకమ్మ ల పర్యవేక్షణ మార్గదర్శనం లో ఆశా వర్కర్లు వసంత ఉమ మంగ లక్ష్మీ రాధ రమా అంగన్వాడీ టీచర్స్ లాల్బీ లలిత హరిత రమాదేవి రాజేశ్వరి స్వప్న తిరుమల జీపి శిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధిర పట్టణ ఎస్ఐ ఉదయ్ కుమార్ ప్రమోషన్ పై బదిలీ సందర్భంగా సర్పంచులు సన్మానం




మధిర, మే 06, ప్రజాపాలన ప్రతినిధి:మధిర మున్సిపాలిటీ పరిధిలో సందర్భంగాసైదిలిపురం సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు గారు మాట్లాడుతూ మధిర పట్టణం లో గత కొన్ని సంవత్సరాల నుండి పని చేస్తూ, బదిలీపై వెళ్తున్న సందర్భంగా వారు విధినిర్వహణలో పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలకు తోడ్పడుతూ, శాంతిభద్రతల పట్ల ప్రజలలో చక్కని అవగాహన కల్పిస్తూ గుర్తింపు పొందారని తెలిపినారు ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ గారు మాట్లాడుతూ మధిర పట్టణ ప్రజలు శాంతి భద్రత పట్ల క్రమశిక్షణ నిర్వహిస్తూ, పేదలకు, పట్టణ ప్రజలకు సేవా కార్యక్రమాలను చేసే సేవలను అభినందిస్తూ, బాగస్వాములు కల్పిస్తూ పట్టణాన్ని ఆదర్శంగా తీర్చి అధికారులకు తోడ్పాటు అందించారని తెలిపారు.మరియు మధిర ప్రజలు ఎల్లప్పుడూ గుర్తు ఉంటారని కొనియాడారుఈ కార్యక్రమంలో దేశినేనిపాలెం సర్పంచ్ ఆవుల ఝాన్సీకిరణ్ గారు మరియు సైదిలిపురం సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు గారు పాల్గొన్నారు..

## కోవిడ్ -19 లో భాగంగా మున్సిపల్ పాలకవర్గం కీలక నిర్ణయం



పరిగి, 6మే ప్రజాపాలన ప్రతినిధి : వికారాబాద్ జిల్లా పరిగి పరిధిలో కోవిడ్ –19 లో భాగంగా పరిగి మున్సిపల్ పాలకవర్గం కీలక నిర్ణయం తీసుకుంది. కరోనా సెకండ్ వేవ్ విజృంభణ నేపథ్యంలో ఈనెల 8 తేదీ శనివారం నుంచి 16వ తేదీ ఆదివారం వరకు ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు అన్ని దుకాణ సముదాయాలు తెరవబడతాయి. కావున ఉదయం 11 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం ఆరు గంటల వరకు పరిగి లో లాక్ డౌన్ కొనసాగుతుందని మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ అధ్యక్షతన పాలక వర్గ సమావేశంలో గ్రామ పెద్దలు మరియు వివిధ పార్టీల మద్దతు తో మున్సిపల్ పాలక మండలి లాక్ డౌన్ నిర్ణయం తీసుకుందన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజల సంక్షేమం ను దృష్టిలో ఉంచుకుని నిర్ణయించడమైనది.కావున ప్రజలందరూ అవసర నిమిత్తం నిత్యావసర సరుకులు ఉదయం 6 గంటల నుండి ఉదయం 11 గంటల వరకు అనగా అయిదు గంటల సమయ వ్యవధిలో అన్ని దుకాణ సముదాయలు తెరవబడుతాయి. కనుక ప్రజలందరూ భౌతిక దూరం పాటించి కావాల్సిన నిత్యావసర సరుకులు కొనుగోలు చేసుకోవాలన్నారు. అత్యవసర సమయంలో తప్ప ఇంటి నుంచి బయటికి రాకూడదని, తప్పనిసరిగా మాస్కులు ధరించి భౌతిక దూరాన్ని పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు వివిధ రాజకీయ నాయకులు పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఆక్సీమీటర్ అందజేత

మధింమే 06, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మండలంనక్కల గరువు గ్రామంలో గ్రామ సర్పంచ్ మునగ వెంకట్రావమ్మ గారి ఆధ్వర్యంలో గ్రామ ఆశ వర్కర్ మరియు అంగనవాడి టీచర్స్ కు ఈ సందర్భంగా మాట్లాడుతూకరోనా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల యొక్క ఫాల్స్ వివరాలు తెలుసుకోమని గ్రామ సర్పంచ్ గారు పల్స్ ఆక్సి మీటర్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది



# మోదీపై ప్రజల విశ్వాసంలో మార్పేమీ లేదు!

ఈరోజు ఏ పత్రికలో, ఎలక్ట్రానిక్ మీడియాలో చూసినా భారతీయ జనతాపార్టీకి ప్రజల నుంచి ఆదరణ కరువైందని, ప్రధాని మోదీ సత్తా తరిగిపోయిందనీ, ఇందుకు ఇటీవల ఐదు చోట్ల జరిగిన ఎన్నికలే నిదర్శనమనీ ప్రచారం జరుగుతున్నది. నిజంగానే ఈ ఎన్నికలు బీజేపీ, మోదీ ప్రతిష్ట తగ్గిందనటానికి తార్కాణమా అన్నది పరిశీలిద్దాం. ఈ ఎన్నికల్లో ముఖ్యంగా పశ్చిమ బెంగాల్?లో జరిగిన ఎన్నికలమీదకే అందరి దృష్టీ మళ్ళింది. పశ్చిమ బెంగాల్లో హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో బీజేపీ, తృణమూల్ కాంగ్రెస్, అఖిల భారత జాతీయ కాంగ్రెస్, ఇంకా వామపక్ష పార్టీలు పాల్గొన్నాయి. అధికార పార్టీ తృణమూల్ కాంగ్రెస్ 213 సీట్లను సాధించి తిరిగి అధికారాన్ని కైవసం చేసుకున్నది. ఇక్కడ ప్రధాన ప్రతిపక్షమైన వామపక్ష పార్టీ, కాంగ్రెస్ పార్టీలు వారి డెబ్బై మూడు స్థానాలను కోల్పోయి అట్టడుగు స్థానానికి పడిపోయాయి. యాభై ఏళ్ళకు పైగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రాన్ని పాలించిన వామపక్ష, కాంగ్రెస్ పార్టీలు ఈ రోజు ఒక్క సీటు కూడా పొందలేక మరుగున పడిపోయాయి. బీజేపీ గత లోక్‌సభ ఎన్నికలలో 42 పార్లమెంటు స్థానాల్లో 18 పార్లమెంటు స్థానాలను పొంది పుంజుకున్నది. 2016 ఎన్నికల్లో 3 అసెంబ్లీ స్థానాల నుంచి 77 స్థానాలను సాధించింది. అలాగే 72 పైగా స్థానాల్లో కేవలం వెయ్యి ఓట్ల తేడాతోనే ఓడిపోయింది. అలా ఒకవైపు వామపక్ష, కాంగ్రెస్ పార్టీలను మట్టి కరిపించటమేగాక, అధికార పార్టీ తృణమూల్ కాంగ్రెస్‌కు ముచ్చెమటలు పట్టించింది. నేటి ఎన్నికల్లో కూడా బీజేపీ అధికారానికి ఎంతో చేరువకు వచ్చిందన్నది గుర్తుంచుకోవాల్సిన విషయం. రెండుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తిని ఓడించడమే గాక, 72 స్థానాల్లో 1000 ఓట్ల తేడాతో మాత్రమే ఓడిపోయింది. ఇది కూడా ఎలా జరిగిందంటే– వామపక్ష, కాంగ్రెస్ పార్టీలు తాము గెలవలేము అనుకున్న స్థానాల్లో బీజేపీ వస్తే ఇక ఆ రాష్ట్రంలో పప్పులు ఉడకవు అని భావించి అధికార పార్టీ తృణమూల్ కాంగ్రెస్‌కు తమ ఓట్లు బదిలీ చేయటం వల్లన. అలా అని బీజేపీపై ప్రజల్లో ఆదరణ కానీ, ప్రధానమంత్రి మోదీపై విశ్వాసం కానీ బెంగాల్ ప్రజల్లో ఏ మాత్రం తగ్గలేదు. ఈ ఎన్నికల్లో బీజేపీ 38.1 శాతం ఓట్లతో బెంగాల్ ప్రజల ఆదరణను పొందింది అన్న విషయం అందరూ గమనించాలి. మరొక రాష్ట్రం అస్సాం అసెంబ్లీ ఎన్నికలను గమనిస్తే ఇక్కడ బీజేపీ తిరిగి అధికారాన్ని కైవసం చేసుకోవడమే గాక తన ఓటు శాతాన్ని, సీట్లనూ కూడా పెంచుకుంది. సర్బానంద సోనోవాల్ ముఖ్యమంత్రిగా పనిచేసిన ఈ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వ పథకాలకు ప్రజలు ఆకర్షితులయ్యారు. అంతేగాక, ప్రధానిగా నరేంద్ర మోదీ అస్సాంలో సుదీర్ఘ కాలంగా ఉన్న సమస్యలను పరిష్కరించటంలో ఎంతో చొరవ చూపారు. శాంతియుతమైన పాలన అందించడంలో విజయవంతమయ్యారు. అందుకే ప్రజలు తిరిగి మళ్లీ పట్టం కట్టారు. కేంద్ర ప్రభుత్వం సీఏఏ, ఎన్నార్సీలను తీసుకు వచ్చినప్పుడు అక్కడ ప్రజల హక్కుల అణచివేత జరుగుతోందని కృత్రిమ ఉద్యమాలను చేసిన కాంగ్రెస్, వామపక్షాలకు అక్కడ ప్రజలు బుద్ధి చెప్పారు. తిరిగి ఎన్డీఏ కూటమికే అధికారం కట్టబెట్టడం ద్వారా ఈ కుట్రపూరితమైన వాదనల్లో నిజం లేదని తేల్చి చెప్పారు. పుదుచ్చేరిలో అంతర్గత కుమ్ములాటలతో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని కోల్పోయింది. ఇక్కడ జరిగిన ఎన్నికల్లో పుదుచ్చేరి ప్రజలు బీజేపీకి ఆరు స్థానాల్లో పట్టం కట్టారు. దక్షిణ భారత దేశంలో కర్ణాటక తర్వాత మరొక ప్రాంతంలో అధికారాన్ని బీజేపీకి ఇచ్చారు. ఆ విధంగా మోదీపై తమ విశ్వాసాన్ని చాటారు. పుదుచ్చేరి లాంటి కేంద్రపాలిత ప్రాంతంలో కూడా బీజేపీ అధికారంలోకి రాగలిగింది అంటే అక్కడి ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనాదక్షత పైనా, సుపరిపాలన పైనా నమ్మకమే కారణమని చెప్పాలి. పక్క రాష్ట్రమైన తమిళనాడులో 2016లో జరిగిన ఎన్నికల్లో ఒక్క సీటు కూడా లేని బీజేపీ, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నాలుగు స్థానాలను కైవసం చేసుకోవడంతో పాటు గణనీయమైన ఓటు బ్యాంకును సాధించటంలో సఫలీకృతమైంది. బలమైన ప్రాంతీయతత్వం కలిగిన తమిళనాడు వంటి రాష్ట్రంలో కూడా బీజేపీ నాలుగు సీట్లను సాధించింది. సినీ రాజకీయాలకు మారుపేరైన ఈ రాష్ట్రంలో అత్యంత ప్రజాదరణ కలిగిన నటుడు కమల్ హాసన్‌ను బీజేపీ అభ్యర్థి మట్టి కరిపించారు. ఇక్కడ బీజేపీ దక్కించుకున్న నాలుగు సీట్లూ భవిష్యత్తులో ఆ పార్టీ సాధించబోయే అధికారానికి సూచన. కేరళ ఎన్నికల్లో బీజేపీ ఒక్క స్థానాన్ని కూడా పొందకపోయినా ఐదు స్థానాల్లో రెండో స్థానంలో ఉండగలిగింది. అక్కడి ఎల్డీఎఫ్, యుడీఎఫ్ పార్టీలను బీజేపీ భయపెట్టగలిగింది. వారిని ఓటుబ్యాంకుని పంచుకునే విధంగా చేసింది. కేరళ రాష్ట్రాన్ని గమనించినట్లయితే అక్కడ ఐదేళ్లకు ఒకసారి అధికారం ఎల్డీఎఫ్, యూడీఎఫ్ పార్టీల మధ్య మారుతూ వస్తోంది. గత లోక్ సభకు ఎన్నికల్లో యూడీఎఫ్ కూటమి 20 లోక్‌సభ స్థానాలకు గాను 19 స్థానాలను సాధించి ఒక్క స్థానాన్ని మాత్రమే ఎల్డీఎఫ్‌కు మిగిల్చింది. మరలా అదే జరగబోతోంది అన్న విధంగా జరిగిన ఈ ఎన్నికల్లో, అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీ నడిపిస్తున్న యూడీఎఫ్ కూటమి ఓడిపోయి, ఎల్డీఎఫ్ కూటమి అధికారంలోకి వచ్చింది. ఈ పరిణామాన్ని నిశితంగా చూడాలి. బీజేపీని రాష్ట్రంలో అడుగిడనీయకూడదన్న కృతనిశ్చయంతో కాంగ్రెస్ నడిపిస్తున్న యూడీఎఫ్ కూటమి బీజేపీ గెలిచే అవకాశం ఉన్న స్థానాల్లో ఎల్డీఎఫ్ అభ్యర్థులకు ఓట్లు దక్కే విధంగా వ్యూహం పన్ని తన నాశనాన్ని తనే ఖాయం చేసుకుంది. ఇక్కడి ఎన్నికల్లో బీజేపీ పది శాతం పైన ఓటు బ్యాంకుతో ఒక్క స్థానం కూడా గెలవలేనప్పటికీ ప్రజల్లో ఆదరాభిమానాలను పొదింది అనడంలో సందేహం లేదు. ముఖ్యంగా కేరళలో పని చేస్తున్న బీజేపీ కార్యకర్తల పైన, స్వయంసేవకుల పైన, ఏబీవీపీ విద్యార్థులు పైన అధికారంలో ఉన్న కమ్యూనిస్టు పార్టీ దాడులు చేసి, హత్యలు కూడా చేసి భయభ్రాంతులకు గురి చేసినప్పటికీ, ఈ రోజు కేరళ రాష్ట్రంలో బీజేపీ తనకున్న ఒక స్థానాన్నీ కోల్పోయినప్పటికీ, 10 శాతానికి పైగా ఓట్లు సాధించి, పార్టీ కార్యకర్తలలో ధైర్యం నింపింది. న్నికల ఫలితాలు వెలువడిన కొద్ది గంటల్లోనే పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో తృణమూల్ కాంగ్రెస్ గుండాలు బీజేపీ కార్యకర్తలపైనా, ముఖ్య నాయకులపైనా దాడి చేయడాన్ని ఏఒక్క ప్రతిపక్ష పార్టీగానీ, ఉదారవాదులుగానీ, ప్రజాస్వామ్యవాదులమని చెప్పుకునే విద్యావంతులుగానీ ఖండించిన దాఖలాలు లేవు. వీరందరికీ మోదీ గారిని విమర్శించడం తప్ప మరొక ధ్యాస ఉండదు అనేది దీనితో స్పష్టమవుతోంది. అలాగే వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీకి గానీ, ప్రధానమంత్రి మోదీ ప్రతిష్టకు గానీ జరిగిన నష్టమంటూ నిజానికి ఏమీ లేదని కూడా తెలుస్తుంది. ఈ రోజు ప్రపంచ దేశాలలో గమనించినట్లయితే భారత ప్రభుత్వం కరోనా నియంత్రించడంలో తీసుకున్న చర్యల వల్లనే జన సాంద్రతతో పోల్చుకుంటే ఇక్కడ ప్రపంచంలోనే అతితక్కువ మరణాలు సంభవిస్తున్నాయి. వైద్యపరంగానూ, శాస్త్ర సాంకేతిక రంగాల్లోనూ అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన అమెరికా, ఇటలీ, యూరప్ దేశాలలో తక్కువ జన సాంద్రత కలిగి ఉండి కూడా కరోనా మొదటి దశలోనే అత్యధిక పాజిటివ్ కేసులు, మరణాలు సంభవించాయి. ఆయా దేశాలకు భారత ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చొరవతో కావలసిన మందులను సరఫరా చేసి ఆపత్కాలంలో ఆదుకుంది. అలాగే కరోనా టీకాలను భారతదేశంలో ప్రజలందరికీ ఇస్తూనే అవసరమైన వివిధ పేద దేశాలకు కూడా సరఫరా చేస్తున్నది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే– కేంద్ర ప్రభుత్వం ప్రజల ప్రాణాలను కాపాడేందుకు తీసుకున్న చర్యల వల్లే భారతదేశం ఎంతో కొంత ప్రాణ నష్టాన్ని తగ్గించుకోగలిగింది. ఇది మరిచిన ప్రతిపక్ష పార్టీలు, ప్రాంతీయ పార్టీలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీని నిర్లక్ష్యంగా విమర్శిస్తున్నాయి, విష ప్రచారాలు చేస్తున్నాయి. ముఖ్యంగా వైద్య ఆరోగ్య రంగం కేంద్ర జాబితాలోనిది కాదు. ఉమ్మడి జాబితాకు సంబంధించినదీ కాదు. అది రాష్ట్ర జాబితాకు సంబంధించింది. ప్రజలను నియంత్రించవలసిన బాధ్యత, రాష్ట్ర ప్రజలకు సరైన వైద్య సదుపాయాలను అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే. కరోనా రెండవ దశ భారతదేశంపై చూపుతున్న ప్రభావాన్ని గమనించి నేడు ప్రపంచ దేశాలు మనకు అన్ని రకాల సదుపాయాలనూ కల్పించటానికి సిద్ధంగా ఉన్నామని మద్దతు పలుకుతూ, సాయానికి ముందుకు వస్తున్నాయంటే, అందుకు ముఖ్య కారణం ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై వారికి ఉన్న నమ్మకం గౌరవమే. ఈ నిజాన్ని సగర్వంగా చాటి చెప్పుకోవాల్సిన సందర్భమిది.

# బాబును మించి పళని కమిట్ మెంట్



చెన్నై, మే 6, :పొరుగు ఉన్న రాష్ట్రాలతో రాజకీయాలను తప్పనిసరిగా పోల్చుకుంటాం. అందునా సరిహద్దు ఉన్న రాష్ట్ర రాజకీయాలను ప్రజలు కూడా నిశితంగా పరిశీలిస్తారు. అయితే నలభై ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు పళనిస్వామి నుంచి చాలా నేర్చుకోవాల్సి ఉందన్న వ్యాఖ్యలు విన్పిస్తున్నాయి. దాదాపు పదమూడేళ్ల పాటు చంద్రబాబు ముఖ్యమంత్రిగా పనిచేశారు. కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ కు తొలి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు పాలన సమయంలో ఏం చేశారన్న ప్రశ్న ఇప్పుడు చర్చ జరుగుతోంది. తమిళనాడులో పళనిస్వామికి ఎలాంటి రాజకీయ అనుభవం లేదు. ఆయన అమ్మ చాటు నేతగానే ఎదిగారు. అనూహ్య పరిస్థితుల్లో ముఖ్యమంత్రి అయి దాదాపు నాలుగేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఈ నాలుగేళ్ల కాలంలో పళనిస్వామి తమిళ ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు. జయలలిత పథకాలను కొనసాగించారు. అవినీతికి తావులేకుండా, అభివృద్ధిపైనే పళనిస్వామి దృష్టి పెట్టారు. అందుకే ఆయనకు దాదాపు 65 స్థానాలను కట్టబెట్టారు. కానీ చంద్రబాబుకు ఇది సాధ్యం కాలేదు. తన ఐదేళ్ల పాలనలో అభివృద్ధి కంటే అవినీతికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. చంద్రబాబు ఐదేళ్ల కాలంలో ఆరు వేల కోట్ల రూపాయలు దుబారా చేశారంటే అర్థం చేసుకోవచ్చు. రాజధాని అమరావతిని, పోలవరాన్ని బూచిగా చూపి ప్రజలను మభ్యపెట్టాలని చూశారు. రాజధాని అమరావతిలో ఎలాంటి అభివృద్ధి చేయకుండా తాత్కాలిక భవనాల నిర్మాణాలకే వేల కోట్లు ఖర్చుచేశారు. సంక్షేమ పథకాల్లో కోత విధించారు. పదేళ్ల పాటు అధికారానికి దూరంగా ఉండటం, నేతల నుంచి వత్తిడి పెరగడంతో చంద్రబాబు అప్పట్లో అభివృద్ధి కన్నా ఇతర వ్యాపకాలపైనే ఎక్కువగా దృష్టి పెట్టారు. ఇవన్నీ గమనించిన ప్రజలు చంద్రబాబును దారుణంగా ఓడించారు. 23 సీట్లకే పరిమితం చేశారు. ఇంకా ఓటములను చవి చూస్తేనే ఉన్నారు. పాలన అంటే అనుభవం ఒక్కటే చాలదని, దానికి కమిట్ మెంట్ అవసరమని పళనిస్వామిని చూసి నేర్చుకోవాలని సొంత పార్టీ నుంచే కామెంట్స్ వినపడుతున్నాయి.

# ఇంకా దీనంగా కాంగ్రెస్



న్యూఢిల్లీ, మే 6, :దు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి చేదు అనుభవాన్ని మిగిల్చాయి. తమిళనాడులో కూటమితో అధికారంలోకి రావడం మినహా ఆ పార్టీకి ఎక్కడా ప్రజలు ఆదరించినట్లు కన్పించలేదు. దాదాపు ఏడేళ్లుగా కాంగ్రెస్ కు శని పట్టినట్లుంది. ఏ ఎన్నికలోనూ పెద్దగా ఫలితాలు రాకపోవడం ఆ పార్టీని మరింత కుంగదీస్తుంది. అసోం, కేరళ, పుదుచ్చేరిలో విజయం సాధిస్తామన్న ధీమా కాంగ్రెస్ కు ఉండేది. కానీ అక్కడ కూడా ప్రజలు తిరస్కరించడంతో భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. కాంగ్రెస్ పార్టీ 2014 నుంచి వరస దెబ్బలు తగులుతూనే ఉన్నాయి. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ ఘడ్ ఫలితాలు కొంత ఊరటనిచ్చినా ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ కనీస విజయాలను నమోదు చేసుకోకపోవడంపై పార్టీలో చర్చగా మారింది. నాయకత్వలోపమా? క్షేత్రస్థాయిలో క్యాడర్ నైరాశ్యమా? అన్నది తేలాల్సి ఉంది. నిజానికి కేరళలో ఈసారి విజయం సాధించాల్సి ఉన్నా అక్కడ నేతల అనైక్యత కారణంగా అధికారంలోకి రాలేకపోయింది. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఎక్కువగా కేరళపైనే దృష్టి పెట్టారు. అసోం ఎన్నికలను ప్రియాంక గాంధీ పర్యవేక్షించారు. కానీ ?ఈ రెండుచోట్ల కాంగ్రెస్ చిత్తుగా ఓడటం పార్టీ శ్రేణుల స్థయిర్యాన్ని దెబ్బతీసిందనే చెప్పాలి. తమిళనాడులో మాత్రం డీఎంకేతో జత కట్టడంతో కొంత అక్కడ అధికారంలోకి వచ్చామని చెప్పుకోవడం మినహా దానికి మిగిలిందేమీ లేదు. పుదుచ్చేరిలోనూ కాంగ్రెస్ ఆశలు పెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. జాతీయ పార్టీగా బీజేపీకి ప్రత్యామ్నాయంగా భావించిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసించడం లేదని ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయి. భవిష్యత్ లో బీజేపీకి ప్రత్యామ్నాయంగా ఇతర పార్టీలు కూడా కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితి లేదు. అటు వైపు చూసే అవకాశం లేదు. రాష్ట్ర స్థాయిలో సమర్థవంతమైన నాయకత్వం లేకపోవడం, జాతీయ స్థాయిలోనూ రాహుల్ గాంధీ పార్టీ పగ్గాలు చేపట్టడానికి విముఖత చేయడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందంటున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీపై గాంధీ కుటుంబం పట్టు సడలుతుందన్న వ్యాఖ్యలు విన్పిస్తున్నాయి.

# మళ్లీ మూడో ఫ్రంట్ ముచ్చట

రండి మనమంతా కలిసి ప్రాంతీయ పార్టీల కూటమి కడదామంటూ మమత బెనర్జీ పిలుపునిచ్చారు. అంతటి పెద్ద విజయం సాధించిన ఆమెకు లాంఛనంగా అభినందనలు తెలిపిన నాయకులు ఈ విషయంలో మాత్రం కిమ్మనడం లేదు. వాస్తవాలు వారికి తెలుసు. ప్రాంతీయ పార్టీలన్నీ కలిసికట్టుగా జాతీయ కూటమి కట్టడం సాధ్యపడే పని కాదు. ఇరుగుపొరుగు రాష్ట్రాల మధ్య అనేక సమస్యలు. నీటి వనరులు మొదలు , వ్యాపార, రాజకీయ ప్రయోజనాల వరకూ అనేక రకాలైన ఆటంకాలు ఉంటాయి. ఒకే మాట–ఒకే బాటగా కలిసి నడవడం వల్ల ప్రత్యేకించి తమకొచ్చే ప్రయోజనాలేమీ ఉండవు. తమ తమ రాష్ట్రాల్లో నిలదొక్కుకుంటే అదే చాలు అనుకునే నాయకులే ఎక్కువ. అందులోనూ బీజేడీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ వంటి ఒకరిద్దరు నేతలు తప్ప అందరూ గురివింద గింజలే. వారిపై కేంద్రం తన దర్యాప్తు సంస్థలతో ఎప్పుడు విరుచుకుపడుతుందో తెలియదు. మరో మూడేళ్ల పాటు ప్రదానిగా మోడీ పదవికేమీ ఢోకా లేని నేపథ్యంలో కొరివితో తలగొక్కునేందుకు ఎవరూ సిద్ధంగా లేరు. మమతా బెనర్జీ గెలిచిన ఉత్సాహంతో ఊహా ప్రపంచంలో వ్యాఖ్యలు చేస్తున్నారు తప్పితే కార్యరూపం దాల్చే అంశంగా కనబడటం లేదు. దేశంలో ఇంతవరకూ కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో జాతీయ పార్టీల పాత్ర, ప్రమేయం లేకుండా ఎన్నడూ సాధ్యం కాలేదు. కేంద్ర స్థానంలో నాయకత్వం బాధ్యతలో ఒక జాతీయ పార్టీ ఉంటే దాని చుట్టూ ప్రాంతీయ పార్టీలు జమ కూడతాయి. ఆయా రాష్ట్రాల మధ్య విభేదాలు ఉన్నప్పటికీ జాతీయ పార్టీ సమన్వయ కర్త పాత్రలో ఉంటుంది. అందువల్ల రాజకీయంగా ప్రాంతీయ పార్టీల నాయకులు తమ రాష్ట్రాల్లో సర్ది చెప్పుకునే ఆస్కారం ఉంటుంది. కాంగ్రెసు, కమ్యూనిస్టులు కాకుండా ప్రాంతీయ పార్టీలే జట్టు కట్టాలనేది మమత ప్రతిపాదన. వాటిని కూడా కలుపుకుంటే తన రాష్ట్రంలో వాటికి సీట్లు ఇవ్వాల్సి వస్తుంది. పైపెచ్చు మైనారిటీ ఓటు బ్యాంకు వారి నుంచి వచ్చిందే. వారితో కలయిక వల్ల తనకు పెద్దగా ప్రయోజనం ఉండదు. అందుకే ప్రాంతీయ పార్టీలు మాత్రమే కలవాలనేది ఆమె అభిమతం. కానీ ఇరుసు వంటి పెద్ద పార్టీ ఒక్కటి కూడా లేకుండా చక్రం తిప్పాలనుకోవడం అత్యాశే. అందులోనూ నిజంగానే జాతీయ ప్రయోజనాలు ఆశిస్తే వ్యక్తిగత , స్వార్థప్రయోజనాలు మమత పక్కన పెట్టాలి. కానీ ఆ కోణంలో ఆమె ఆలోచిస్తున్న దాఖలాలు లేవు. తనకు ఎప్పటికో ఒకప్పటికి బీజేపీ గండం తప్పదు కాబట్టి జాతీయ స్థాయిలో ఆ పార్టీని ఇరుకున పెట్టాలనేది ఆమె ఆలోచన. ఎన్డీఏ లో బీజేపీని , యూపీఏలో కాంగ్రెసును తమ సారథిగా ప్రాంతీయ పార్టీలు గుర్తిస్తాయి. వాటి వెనక ఉన్న ప్రాతిపదిక, దేశవ్యాప్త విస్తరణ అందుకు కారణం. ఇప్పుడు మమత ప్రాంతీయ పార్టీల కూటమి కడితే ఎవరు నాయకత్వం వహిస్తారనేదే పెద్ద ప్రశ్న. మమత ఆదిపత్య ధోరణి గురించి అందరికీ తెలుసు. ఎక్కడా, ఏ కూటమితోనూ దీర్ఘకాలం కలిసి నడవలేరు. ఆమె అనుకున్నదే జరగాలనుకునే వైఖరి. అందరిని ఒప్పించేంతటి సమన్వయం, సంయమనం ఆమె వద్ద లేవు. చంచలమైన రాజకీయ నిర్ణయాలు, విమర్శలతో దూకుడుగా వ్యవహరిస్తుంటారు. దేశవ్యాప్తంగా ప్రత్యామ్నాయం కావాలనుకుంటున్న కూటమికి ఆమె శైలి ఎంతమాత్రం ఉపకరించదు. ఇప్పటికే డీఎంకే, ఆర్ జెడీ, ఎన్సీపీ, ఏఐడీఎంకే వంటి పార్టీలు ఏదో ఒక కూటమిలో కొనసాగుతున్నాయి. బీజేడీ, టీఆర్ఎస్, టీడీపీ, వైసీపీ వంటి పార్టీలు మమతతో సాగేందుకు సానుకూలంగా లేవు. బీఎస్పీ మాయావతి, సమాజ్ వాదీ పార్టీ అఖిలేష్ లు ఉత్తరప్రదేశ్ లో తమ పునరధికారంపైనే ద్రుష్టి పెట్టాలనుకుంటున్నారు. జాతీయ స్థాయి ఆశలతో కొత్త తలనొప్పులు తెచ్చుకునేందుకు సిద్దంగా లేరు. అన్నిటికంటే మించి మమత ప్రవర్తించే తీరు రాజకీయాల్లో జాతీయ ఐక్యతకు ప్రదాన అవరోధంగా విశ్లేషకులు చెబుతున్నారు. నిజానికి మమతా బెనర్జీ పశ్చిమబెంగాల్ లో గట్టి పోటీనే ఎదుర్కోబోతున్నారు. వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ మాటల్లోనే చెప్పాలంటే గెలుపు సాధించడానికి చాలా కష్టపడాల్సి వచ్చింది. బీజేపీ బలహీనతలు తృణమూల్ కు అసెట్ అయ్యాయి. బీజేపీ రాష్ట్ర పార్టీ నాయకుల్లో విభేదాలు, దీదీకి పోటీగా ముఖ్యమంత్రి అభ్యర్థిని చూపించలేకపోవడం, కేంద్ర బలగాల అత్యుత్సాహం , ఎన్నికల కమిషన్ అతి జాగ్రత్తలు వెరసి పశ్చిమబెంగాల్ పై ఢిల్లీ నుంచి దాడి జరుగుతోందన్న భావన ప్రజల్లో ఏర్పడింది. మమతకు తగిలిన గాయమూ సెంటిమెంటును రగిలించింది. ఇంకోవైపు కరోనాను కేంద్రం కట్టడి చేయలేకపోయిందన్న భావమూ, పెట్రోలియం ఉత్పత్తుల ధరలు , మైనారిటీల సంఘటిత ఓటు బ్యాంకు కలగలిసి మమతకు పట్టం గట్టాయి. అయితే వామ పక్షాలు, కాంగ్రెసును నామ మాత్రం చేసి బీజేపీ పశ్చిమబెంగాల్ లో బలమైన పునాదులు వేసుకోగలిగింది. భవిష్యత్తులో మమతకు బలమైన ప్రత్యామ్నాయమే ఎదురు చూస్తోంది. అందువల్ల సొంత గడ్డపై ద్రుష్టి పెట్టి పటిష్ఠం చేసుకోకపోతే నేలవిడిచి సాము చేసినట్లవుతుంది. అయినా తమ రాజకీయ అవసరాలు, కేసుల కోసం కేంద్రం ముందు సాగిల పడుతున్నప్రాంతీయ పార్టీల నేతలకు కావాల్సింది తమ వారసత్వాలను కాపాడుకోవడమే తప్ప జాతీయ ప్రయోజనాలు కాదు. అందువల్ల మమత పిలుపునందుకుని స్పందించే వారే కరవు అయ్యారు.



# 'కమర్షియల్' డైరెక్టర్ స్క్రిప్టును డెవలప్ చేస్తున్నాడా..?



ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో మంచి కామెడీ ఎంటర్టైన్మెంట్ సినిమాలను తెరకెక్కించే అతికొద్ది మందిలో దర్శకుడు మారుతీ ఒకరు. మారుతీ తెరకెక్కించే ప్రతీ సినిమాలో మినిమం కామెడీ గ్యారంటీ అన్నట్లుగా ఉంటాయి సినిమాలు. మొదటి నుండి కూడా ఈ దర్శకుడు ఫ్యామిలీ ఆడియన్స్ దృష్టిలో పెట్టుకొని తెరకెక్కిస్తూ వస్తున్నాడు. ఇప్పటివరకు టాలీవుడ్ ఇండస్ట్రీలో ట్రెండింగ్ లో ఉన్నటువంటి యంగ్ హీరోస్ అందరితో మారుతీ సినిమాలు చేసాడు. చివరిగా సాయిధరమ్ తేజ్ హీరోగా 'ప్రతిరోజూ పండగే' అనే సినిమాతో డీసెంట్ హిట్ అందుకున్నాడు. ప్రస్తుతం తదుపరి సినిమా పక్కా కమర్షియల్ స్క్రిప్ట్ పై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం కరోనా వైరస్ మహమ్మారి కారణంగా మారుతి విరామంలో ఉన్నాడు. టాలీవుడ్ హ్యాండ్సమ్ హీరో గోపీచంద్ హీరోగా మారుతీ 'పక్కా కమర్షియల్' సినిమా రూపొందిస్తున్నాడు. ఫస్ట్ సిట్టింగ్ లోనే గోపీచంద్ మారుతీ స్క్రిప్ట్ కు ఇంప్రెస్స్ అయిపోయి వెంటనే సినిమాను ఓకే చేసాడు. ఈ సినిమాకు 'పక్కా కమర్షియల్' అనే టైటిల్ తో సినిమా కొంచం అటెన్షన్ క్రియేట్ చేసాడు మారుతీ. ఫుల్ లెన్త్ ఎంటర్టైనర్ గా తెరకెక్కనున్న ఈ సినిమాలో హీరో గోపీచంద్ న్యాయవాదిగా నటించనున్నాడు. అయితే కరోనా మహమ్మారి కారణంగా అందరూ ఇంటిపట్టునే ఉండటంతో మారుతీ ప్రస్తుతం పక్కా కమర్షియల్ స్క్రిప్ట్ డెవలప్ చేస్తున్నట్లు సమాచారం. మారుతీ సినిమా అంటే ప్రేక్షకులలో మినిమం అంచనాలు ఉంటాయి.. మరి గోపీచంద్ తో ఎలాంటి ఫన్ క్రియేట్ చేస్తాడో చూడాలి. జిఏ2 పిక్చర్స్ యూవి క్రియేషన్స్ సంయుక్తంగా ఈ 'పక్కా కమర్షియల్' ఎంటర్టైనర్ ను నిర్మించనున్నాయి. ఓవైపు గోపీచంద్ హీరోగా నటించిన స్పోర్ట్స్ మూవీ సీటిమార్ విడుదలకి సిద్ధంగా ఉంది.

# 'శంకర్-చరణ్' ప్రాజెక్ట్ లో ఇతర ఇండస్ట్రీల స్టార్ హీరోలు..?






కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ – మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కాంబినేషన్లో ఓ పాన్ ఇండియా మూవీ తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు – శిరీష్ భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుపుకుంటున్న ఈ సినిమాకు సంబంధించి రోజూ ఏదొక న్యూస్ వస్తోంది. పాన్ ఇండియా లెవల్ లో రూపొందే ఈ సినిమాలో ఓ కీలక పాత్ర కోసం ఐదు ప్రధాన భాషలకి చెందిన ఐదుగురు స్టార్ హీరోలను నటింప చేయాలని మేకర్స్ భావిస్తున్నారని తాజాగా ఓ వార్త ఫిలిం సర్కిల్స్ లో చక్కర్లు కొడుతోంది. ఈ నేపథ్యంలో 'చ%=జ%15' కన్నడ వెర్షన్ కి సంబంధించి కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ ని ఆ రోల్ కోసం ఎంపిక చేసినట్లు ప్రచారం జరుగుతోంది. 'రక్త చరిత్ర' 'ఈగ' 'బాహుబలి' 'సైరా' వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరించిన సుదీప్.. ఇప్పుడు చరణ్ సినిమాలో నటించంచనున్నారని అంటున్నారు. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుందట. అలానే అదే పాత్ర కోసం తమిళంలో మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి.. హిందీలో కండల వీరుడు సల్మాన్ ఖాన్ లను సంప్రదిస్తున్నారని టాక్ నడుస్తోంది. తెలుగు వెర్షన్ లో మెగా ఫ్యామిలీకి చెందిన హీరో నటిస్తారని అంటున్నారు. ఈ వార్తల్లో నిజానిజాలు తెలియాలంటే ఇంకొన్నాళ్లు ఆగాల్సిందే.

# విక్రమ్ వేద హిందీ రీమేక్ కి ఆదిలోనే హంసపాదు

ఆర్. మాధవన్ – విజయ్ సేతుపతి ప్రధాన పాత్రల్లో నటించిన మాఫియా డ్రామా విక్రమ్ వేద ఎంతటి సంచలన విజయం సాధించిందో తెలిసిందే. మ్యాడీ.. సేతుపతి పోటీపడి నటించి ఈ సినిమాని మరో లెవల్ కి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఇదే చిత్రాన్ని హిందీలో రీమేక్ చేసేందుకు సన్నాహకాల్లో ఉన్న సంగతి తెలిసిందే. సైఫ్ అలీఖాన్ –అమీర్ ఖాన్ ప్రధాన పాత్రల్లో ఈ సినిమాని తెరకెక్కించాలని ప్లాన్ చేసినా అమీర్ రకరకాల కారణాలతో తప్పుకున్నారు. ఆ తర్వాత అతడి స్థానంలోకి హృతిక్ రోషన్ చేరారు. హృతిక్ ఇటీవల గ్యాంగ్ స్టర్ పాత్ర కోసం ప్రిపరేషన్ ప్రారంభించారని చెన్నయ్ కి కూడా వచ్చారని ప్రచారమైంది. కానీ ఇంతలోనే అతడు తన కాల్షీట్లను సర్దుబాటు చేయలేక వైదొలగారన్న ప్రచారం సాగుతోంది. ఆ మేరకు ప్రముఖ బాలీవుడ్ మీడియాలు ఆసక్తికర కథనాల్ని వెలువరించాయి. హృతిక్ రోషన్ తదుపరి వార్ సీక్వెల్ .. క్రిష్ 4 సహా పలు భారీ చిత్రాల్లో నటించనున్నారు.




# ఎట్టకేలకు వెనక్కి తగ్గిన సింఘరాయ్.. కారణమిదే



సెకండ్ వేవ్ ఉధృతితో దాదాపు 25 టాలీవుడ్ సినిమాల షూటింగుల్ని వాయిదా వేసుకున్న సంగతి తెలిసిందే. డజను పైగా సినిమాల రిలీజ్ లు వాయిదా పడ్డాయి. ఇక ఇండస్ట్రీ కొంతకాలంగా స్థంబించింది. అయినా నేచురల్ స్టార్ నాని నటిస్తున్న తాజా చిత్రం శ్యామ్ సింఘరాయ్ షూటింగ్ కొనసాగుతోంది. కోవిడ్ భయాల నడుమ ఎన్నో జాగ్రత్తలు తీసుకుని షూటింగ్ పూర్తి చేస్తున్నారు. అయితే అలా చేయడానికి ఎవరి కారణాలు వారికి ఉన్నాయి. 6.5 కోట్లతో కోల్ కతా సెట్ నిర్మించి పూర్తిగా కోల్ కతా జూనియర్ ఆర్టిస్టులు ఇతర భారీ కాస్టింగ్ తో కీలకమైన షూటింగ్ చేస్తున్నారు. భారీ ఖర్చుతో కూడుకున్న వ్యవహారమిది. ఒకవేళ చిత్రీకరణ ఆపాల్సి వస్తే దాని పర్యవసానం తీవ్రంగానే ఉంటుంది. పైగా రానున్నది వర్షాకాలం కాబట్టి ఇప్పటికే నిర్మించిన క్లే సెట్స్ కి ప్రమాదం వాటిల్లనుందని భావించారు. అందుకే ఇంత కఠిన పరిస్థితుల్లోనూ షూటింగ్ కి సాహసం చేశారు. కానీ ఇప్పుడు షూటింగ్ ని తప్పనిసరై ఆపాల్సిన పరిస్థితి వచ్చిందట. యూనిట్ లోని కొందరు ముఖ్య సభ్యులకు కరోనా సోకడంతో షూటింగ్ అకస్మాత్తుగా ఆగిపోయింది. ప్రస్తుతం వీరంతా ఇంట్లోనే ఒంటరిగా ఉన్నారు. వారికి చికిత్స జరుగుతోంది. దీంతో టాలీవుడ్ లో దాదాపు అన్ని సినిమాల షూటింగులు ఆగిపోయినట్టేనని భావిస్తున్నారు. చిత్ర పరిశ్రమలో చాలా మంది వైరస్ బారిన పడుతున్నారు. షూటింగులు ఆపేసి ఇండ్లలోనే ఉన్నవారంతా క్షేమంగా ఉంటున్నారు. సాహసం చేస్తే వైరస్ భారిన పడుతున్నారు. వంద శాతం వ్యాక్సినేషన్ ప్రక్రియ పూర్తయితే కొన్నిటికి పరిష్కారం దక్కే వీలుంటుందని భావిస్తున్నారు. ముఖ్యంగా చిత్రపరిశ్రమ కార్మికులందరికీ వ్యాక్సినేషన్ వేగంగా జరగాల్సి ఉంది.

# ఆపదలో దర్శకుడికి సాయం.. మనసు దోచిన సప్తగిరి



ప్రముఖ రచయిత–దర్శకుడు నంద్యాల రవికి హాస్యనటుడు.. హీరో సప్తగిరి సకాలంలో సాయమందించి టాలీవుడ్ లో అందరి హృదయాలను గెలుచుకున్నారు. నంద్యాల రవి వైద్య ఖర్చుల కోసం అతడు రూ. 1లక్ష రూపాయల సాయం అందించారు. తాజా సమాచారం ప్రకారం.. నంద్యాల రవి ఇటీవల తీవ్రమైన %జూం×ణ%–19 వైరస్ తో బాధపడుతున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. హాస్పిటల్ బిల్లు రూ. 6– 7 లక్షలు వచ్చిందట. డైరెక్టర్ కుటుంబానికి అంత పెద్ద మొత్తాన్ని భరించే శక్తి లేదు. సప్తగిరి తన మానవతా సాయంగా లక్ష అందించడంపై ప్రశంసలు కురుస్తున్నాయి. గత ఏడాది తెలుగు సినీ కార్మికులకు ఉపశమనం పునరావాసం కల్పించేందుకు మెగాస్టార్ చిరంజీవి నేతృత్వంలోని కరోనా క్రైసిస్ ఛారిటీ (సిసిసి) కు సప్తగిరి రూ .2 లక్షలు అందించారు. ఒక సాధారణ నటుడి గొప్ప మనసుకు ఇవన్నీ సాక్ష్యాలు. అతడి మంచిని ప్రశంసించకుండా ఉండలేం.

# 'ఛత్రపతి' హిందీ రీమేక్ తర్వాతే 'కర్ణన్' తెలుగు రీమేక్..!



టాలీవుడ్ యువ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ బాలీవుడ్ లో అడుగుపెడుతున్న సంగతి తెలిసిందే. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన సూపర్ హిట్ మూవీ 'ఛత్రపతి' హిందీ రీమేక్ లో సాయి శ్రీనివాస్ నటిస్తున్నాడు. ఈ సినిమాతో టాలీవుడ్ మాస్ డైరెక్టర్ వీవీ వినాయక్ బాలీవుడ్ కు పరిచయం అవుతున్నారు. పెన్ స్టూడియోస్ బ్యానర్ పై డా. జయంతిలాల్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మించనున్నారు. అయితే రీసెంటుగా సాయి శ్రీనివాస్ తమిళ్ బ్లాక్ బస్టర్ మూవీ 'కర్ణన్' తెలుగు రీమేక్ లో నటిస్తున్న ప్రకటించడంతో ప్రస్తుతానికి 'ఛత్రపతి' హిందీ రీమేక్ ని హెూల్డ్ లో పెట్టారని వార్తలు వచ్చాయి. అయితే 'ఛత్రపతి' హిందీ రీమేక్ కంప్లీట్ చేసిన తర్వాతే బెల్లంకొండ సాయి శ్రీనివాస్ 'కర్ణన్' తెలుగు రీమేక్ లో నటిస్తారని తెలుస్తోంది. ఇప్పటికే బెల్లంకొండ బాలీవుడ్ డెబ్యూ మూవీ కోసం నటీనటులు – సాంకేతిక నిపుణులను ఎంపిక చేయడమే కాకుండా ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా పూర్తి చేశారు. ఈ సినిమా కోసం హైదరాబాద్ పరిసర ప్రాంతంలో 15 ఎకరాల్లో భారీ సెట్ కూడా వేసినట్లు తెలుస్తోంది. ఈ నెలలోనే 'ఛత్రపతి' రీమేక్ ని సెట్స్ పైకి తీసుకెళ్లడానికి మేకర్స్ ప్లాన్ చేసుకోగా.. కరోనా మహమ్మారి వచ్చి బ్రేక్ వేసింది. దేశవ్యాప్తంగా కరోనా సెకండ్ వేవ్ విజృంభన కారణంగా సినిమా షూటింగులు నిలిపేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సాయి శ్రీనివాస్ హిందీ చిత్రాన్ని స్టార్ట్ చేయలేకపోతున్నారని తెలుస్తోంది. కరోనా పరిస్థితులు చక్కబడిన వెంటనే 'ఛత్రపతి' హిందీ రీమేక్ సెట్స్ మీదకు తీసుకెళ్లాలని చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ అయిపోయిన వెంటనే 'కర్ణన్' రీమేక్ స్టార్ట్ చేయాలని సాయి శ్రీనివాస్ ప్లాన్ చేస్తున్నారు. బాలీవుడ్ డెబ్యూ కోసం బెల్లంకొండ భారీ వర్కౌట్స్ చేసి కండలు తిరిగిన దేహంతో అదిరిపోయే మేకోవర్ లోకి మారిపోయాడు. వీవీ వినాయక్ చేతులు మీదుగా టాలీవుడ్ లో హీరోగా లాంచ్ అయిన సాయి శ్రీనివాస్.. ఇప్పుడు 'ఛత్రపతి' రీమేక్ తో బాలీవుడ్ లో ఇంట్రడ్యూస్ అవుతుండటం గమనార్హం.

# హీరోయిన్ గా హాసిని రీ ఎంట్రీ సాధ్యమేనా?



తెలుగు ప్రేక్షకులను బొమ్మరిల్లు సినిమాతో పాటు పలు సినిమాలతో అలరించిన ముద్దుగుమ్మ జెనీలియా. తెలుగు లో వరుసగా ఆఫర్లు వస్తున్న సమయంలోనే బాలీవుడ్ కు చెక్కేసింది. అక్కడ హిందీ హీరో రితేష్ ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. జెనీలియా దంపతులకు ఇద్దరు పిల్లలు కూడా. వారు పెరిగి పెద్ద వారు అవుతున్నారు. ఈ సమయంలో ఆమె రీ ఎంట్రీ కోసం ఆసక్తిగా ఉంది. కొన్నాళ్ల ముందు వరకు జెనీలియా సోషల్ మీడియాలో ఎక్కువగా కనిపించేది కాదు. కాని ఇప్పుడు రెగ్యులర్ గా వీడియోలు చేస్తూ భర్త రితేష్ తో ఉన్న వీడియోలను షేర్ చేస్తూ వస్తోంది. పిల్లలతో ఉన్న వీడియోల కంటే సోలో వీడియోలు మరియు భర్తతో ఉన్న వీడియోలను ఈమె అభిమానులతో పంచుకుంటూ ఉంది. జెనీలియా ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో చేస్తున్న హడావుడి చూస్తుంటే ఖచ్చితంగా రీ ఎంట్రీ ఖాయం అనిపిస్తుంది. తెలుగులో ఒక సూపర్ హిట్ మూవీ సీక్వెల్ లో జెనీలియా హీరోయిన్ గా నటించబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఇప్పటికే ఆమె తెలుగు లో రీ ఎంట్రీ ఖాయం అంటూ సమాచారం అందుతోంది. మరో వైపు హిందీలో కూడా ఈమె రీ ఎంట్రీ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. భర్త రితేష్ నుండి హీరోయిన్ గా నటించేందుకు అనుమతి వచ్చినట్లుగా తెలుస్తోంది. హీరోయిన్ గా జెనీలియా రీ ఎంట్రీ ఇస్తే అభిమానులు గతంలో మాదిరిగా ఆధరిస్తారా అభిమానిస్తారా అంటే డౌటే అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న హీరోయిన్ లతో ఆమె పోటీ పడగలదా అనేది కూడా అనుమానమే. జెనీలియా హీరోయిన్ గా కాకుండా అక్కగా అమ్మగా చేసినా కూడా జనాలు ఆధరించే అవకాశం తక్కువ అంటున్నారు. దాంతో జెనీలియా రీ ఎంట్రీ ఇచ్చి రెండు మూడు సినిమాలకే మళ్లీ కనిపించకుండా పోతుందేమో అంటున్నారు. ఒక వేళ జెనీలియా మంచి కాన్సెప్ట్ ఓరియంటెడ్.. లేడీ ఓరియంటెడ్ మూవీస్ ను చేస్తే బాగుంటుందనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. మరి జెనీలియా లేడీ ఓరియంటెడ్ సినిమా లు చేయగలదా అనేది చూడాలి. మొత్తానికి జెనీలియా రీ ఎంట్రీ ఎలా ఉంటుందో అనేది చూడాలి.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989